## పట్నం మహేందర్ రెడ్డి కి బండి రమేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 4 జనవరి 2026
www.prajajyothinews.com

# యువత దేశ అభివృద్ధిలో రాణించాలి



- చదువుతోపాటు జ్ఞాన మందించే క్రమశిక్షణ కలిగినది ఏబీవీపీ మాత్రమే
- త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి శంషాబాద్ లో 44వ రాష్ట్ర ఏబీవీ మహాసభలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న త్రిపుర
- గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఏబీవీపీ రాష్ట్ర నూతన అధ్యక్షులు రావుల కృష్ణ, కార్యదర్శిగా మాచర్ల రాంబాబు ఎన్నిక

రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి) యువత దేశ అభివృద్ధిలో రాణించాలని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా రావుల కృష్ణ, కార్యదర్శిగా మాచర్ల రాంబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఏబీవీపీ రాష్ట్ర 44వ మహాసభలను క్యాండిల్ వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూయువత దేశ అభివృద్ధిలో దూసుకెళ్లాలని అన్ని రంగాల్లో యువత రాణించాలని పిలుపునిచ్చారు. చదువుతోపాటు జ్ఞాన మందించే క్రమశిక్షణ కలిగిన సమస్త ఏదైనా ఉందంటే అది కేవలం అఖిల భారతీ వివరాలు 8లో..



# రాష్ట్రపతి నిలయంలో ప్రారంభమైన 'ఉద్యాన్ ఉత్సవ్ 2026

శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి): ప్రజా భాగస్వామ్యం, సుస్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించనున్న ఉద్యాన్ ఉత్సవ్ 2026 భారత రాష్ట్రపతి శీతాకాల విడిది కేంద్రమైన రాష్ట్రపతి నిలయంలో 2026 జనవరి 3 నుంచి జనవరి 11 వరకు ఉద్యాన్ ఉత్సవ్ 2026 జరగనుంది. పర్యావరణ అవగాహన,ప్రజా భాగస్వా మ్యాన్ని ప్రోత్సహించేందుకు చర్యల్లో భాగంగా ఈ రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వ్యవసాయంలో పెరుగుతున్న మహిళల నాయకత్వానికి ప్రతీకగా సీహెచ్.సృజన, కోసిరెడ్డి లావణ్య రమణారెడ్డి అనే ఇద్దరు అభ్యుదయ మహిళా రైతులు ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేనేజ్ డైరెక్టర్ జనరల్ ఐపీఓఎస్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్, రాష్ట్రపతి భవన్ ప్రజా సంబంధాల అధికారి కుమార్ సమరేష్, రాష్ట్రపతి కార్యాలయం అధికారి డాక్టర్ కే. రజనీ ప్రియ, మేనేజ్ డైరెక్టర్ డాక్టర్ శాలేంద్ర హాజరయ్యారు.మేనేజ్ సహకారంతో వ్యవసాయం,రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రపతి ప్రాంగణాలను ప్రజా భాగస్వామ్యం, పర్యావరణ వివరాలు 3లో..

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

-ఆర్టీఏ మెంబెర్ జైపాల్ రెడ్డి
- తూముకుంటలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలపై అవగాహన ర్యాలీ

వివరాలు 8లో..



# రావిరాల గ్రామాన్ని డివిజన్ గా ఏర్పాటు చేయాలి

- శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ
- డిప్యూటీ జోనల్ కమిషనర్ సుమన్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన
- తుక్కుగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్
- మాజీ వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి

మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి



# ఘనంగా సావిత్రి భాయి ఫూలే 195వ జయంతి వేడుకలు



**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):** సావిత్రిబాయి పూలే మహిళల విద్య కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయురాలని ఆమె వేసిన బాటలోనే నేటి సమాజం ముందుకు సాగుతుందని తలకొండపల్లి మాజీ సర్పంచ్ పేరుమాండ్ల లలిత జ్యోతయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగలు అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని అమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నైగాన్ గ్రామంలో జన్మించారని 9ఏళ్ల చిన్న వయసులోనే ఆమెకు జ్యోతిరావు పూలేతో వివాహం జరిగిందని తెలిపారు.అంటరాని వర్గాల అభ్యున్నతికై మహిళల కోసం 1848 జనవరి 1న పూణేలోని భీడే వాడాలో జ్యోతిరావు పూలేతో కలిసి సావిత్రిబాయి పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారని వారు గుర్తుచేసారు.సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని విద్య ద్వారా సమానత్వం సాధికారత సాధ్యమని సావిత్రిబాయి పూలే తన జీవితంలో నిరూపించారని తెలిపారు.మహిళల అభ్యున్నతికి జీవితాంతం అంకితమై పనిచేసిన మహనీయురాలని వారు పేర్కొన్నారు.అక్షరాస్యతే సామాజిక మార్పుకు పునాదని నమ్మిన సావిత్రిబాయి పూలే ఆ కాలంలో మహిళలకు విద్య అనవసరమనే భావజాలానికి సవాల్ విసిరి బాలికల పాఠశాలను ప్రారంభించారని తెలిపారు.కుటుంబ సభ్యుల నుంచి సమాజం నుంచి ఎన్నో అవమానాలు అడ్డంకులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ముందుకు సాగి వేలాదిమంది మహిళలకు వెలుగులు నింపారని వారు కొనియాడారు.1897లో పూణేలో ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు ఆమె స్వయంగా రోగులకు సేవలందించారని వ్యాధి సోకిన ఒక బాలుడిని భుజాలు మోసుకుంటూ ఆసుపత్రికి చేర్చిన క్రమంలో ఆమె కూడా వ్యాధి సోకి మార్చ్ 10 1897న మరణించినట్లు వారు కొనియాడారు.నేడు భారతదేశంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నరంటే దానికి పునాది వేసిన వారు సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను గుర్తుచేసారు.అ మహనీయురాలును స్మరించుకోవడం మనందరి బాధ్యత అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ సర్పంచ్ పేరుమాండ్ల లలిత జోతయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ,గ్రామ ఉపసర్పంచ్ నూకం కోటేశ్వర్, వార్డు సభ్యులు పోతుగంటి కుమార్,పెరుమాండ్ల మల్లీశ్వరి జంగయ్య,ఇటమోని వెంకటేష్ యాదవ్,ఎమ్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్,వీహెచ్పిఎస్ మండల అధ్యక్షులు పేరుమాండ్ల నారాయణ,ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.నరసింహ,దార్ల రమేష్,సొల్లు రాజు,పెరుమాండ్ల మహేష్,పెరుమాండ్ల చంద్రశేఖర్,పోతుగంటి సురేష్,శ్రీకాంత్,కుమార్,బన్నీ,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు

**స్త్రీల విద్యాభివృద్ధికోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి**

**స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి.**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ .**

**ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఘనంగా సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలు.**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం.**




**మేడిపల్లి (ప్రజా జ్యోతి ) :** శనివారం నాడు బోడుప్పల్ సర్కిల్ , పీర్జాదిగూడ డివిజన్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. సావిత్రి భాయి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్త్రీ పురుషులు కుల మతాలకు అతీతంగా విద్యను అభ్యసించాలని సహజమైన హక్కు ఉంటుందని అందుకే అందరూ చదవాలని అందరూ సమానంగా బ్రతకాలనీ అనునిత్యం తపించిన సామజిక విప్లవ మాతృ మూర్తి సావిత్రి భాయి పూలే. నేటి సమాజంలో సావిత్రి భాయి ప్రాముఖ్యత చాల గొప్పది. 1831 జనవరి 3 న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నంగావ్లో సావిత్రి భాయి జన్మించారు. 1847 నాటికి భర్తతో కలిసి బాలికల కోసం పుణేలో మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. ఈ పాఠశాల నడపడటం కొందరికి నచ్చకపోవడంతో ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పాల్పడ్డారు. పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్ళువిసరడం,అసభ్య పదజాలం వాడటం వంటివి చేసారు. అయిన కూడా ఎక్కడ భయపడకుండా తాను అనుకున్న పనిని చేయడానికి ఎంతో సాహసం చేసారు. ఎక్కడ వెనకడుగు వేయకుండా బాలికల చదువు కోసం, విద్యాభివృద్ధికోసం పని చేసారు. 1852 లో మహిళా సేవా మండల్ పేరుతో మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్షత అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాథ బాలలు, బాలికలు అందరూ తమ పిల్లలే అని భావించారు. 1874 లో ఒక వితంతువు బిడ్డని ఫూలే దంపతులు దత్త పుత్రుడిగా స్వీకరించారు.ఆ బిడ్డకు యశ్వంత్ అని పేరు పెట్టి పెద్దవాడిని చేసి డాక్టరు చేసారు. 1873 లో సత్య శోధక్ సమాజ్ మహిళా విభాగం పేరుతో కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. తన భర్తతో పాటు తాను అనేక అవమానాలు , కష్టాలు అవమానాలు ఎదుర్కొన్నారు.తన వ్యక్తిగత జీవితాన్ని బాలికల చదువు కోసం, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం త్యాగం చేసారు. అనాథ స్త్రీలకు, పిల్లలకు, శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేసారు.1890 లో భర్త జ్యోతి రావు ఫూలే మరణిస్తే తానే అంత్యక్రియలు చేసారు.1896, 97 సంవత్సరంలో సంభవించిన తీవ్ర కరువు ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేసేసాయి. ఇటువంటి పరిస్థితుల్లో పేదలకు జోలె పట్టి కరువు ప్రాంతాలకు విరాళాలు సేకరించి అందించారు. ప్లేగు వ్యాధి సోకినటువంటి పేదలకు దగ్గరుండి సేవలు అందించారు. వారి కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు.వేల మందికి భోజనాలు పెట్టారు.1897 మర్చి 10 న ఒక పిల్లవాడికి సేవ చెస్తూ ఉండగా ఆమెకి ఆ వ్యాధి సోకి మరణించడం జరిగింది. సావిత్రి భాయి ఫూలే గొప్ప కవి, రచయిత్రి, త్యాగం, సేవ, నిబద్దత, కలిగిన మహిళ ఆధునిక భారత దేశ చరిత్రలో ధ్రువతారల వెలుగొందుతూనే ఉంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చిన్న, ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు అరవింద్ ,క్రిష్ణ, సాయి , రాజు, శృతి, జ్యోతి, ప్రమీల, సుజాత, వెంకట్, రాము , తదితరులు పాల్గొన్నారు.

# తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ స్థల పరిశీలన

**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రములో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ జన్మదినం పురస్కరించుకొని తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది.టోర్నమెంట్ నిర్వహించే గ్రౌండ్‌ను నిర్వహకులు శనివారం పరిశీలించి క్రికెట్ టోర్నమెంట్‌కు అన్నివిధాలా అనుకూలంగా ఉండే విధంగా ఎర్పాటు చేస్తున్నారు.క్రీడా కారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రౌండ్ వద్ద అన్ని ఎర్పాటు చేస్తునట్లు నిర్వహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,వార్డు సభ్యులు ఇటమోని వెంకటేష్,జంగయ్య,కిషోర్,పాండు యాదవ్,నరసి ంహ,రమేష్,ఆంజనేయులు,బబ్లు,బాలరాజ్ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన లింగరావుపల్లి సర్పంచ్



**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి శనివారం నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం లింగరావుపల్లి,రామకృష్ణ పురం గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యేను కోరారు.పలు అభివృద్ధి కార్యక్రమాల విషయాలను ఎమ్మెల్యేతో చర్చినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీని
వాస్ రెడ్డితో పాటు నాయకులు బాల్ రెడ్డి,శేఖర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,రమేష్,టింకు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, జనవరి 3 (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ము ఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిను, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం లను కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.క ంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అ ందించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## భారతదేశం మొదటి టీచర్ సావిత్రిబాయిని ప్రతి మహిళా ఆదర్శంగా తీసుకోవాలి

**- టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి**




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి పాల్గొని మాట్లాడుతూ భారతదే శంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరుగాంచి ఎంతోమందికి విద్యను అందించి మహిళల వెలుగులు నింపిన సావిత్రిబాయి పూలేని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు నిర్వాహకులు నర్రి స్వామికి సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ నాయకులు గోపి, బెల్లం మాధవి, పరమేశ్వరి, కళాకారులు రామలింగం బీసీ సంఘాల నాయకులు మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ నగర్ లో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో నెలకొన్న సమస్యలపై స్థానిక అస్సోసియేషన్ సభ్యులు, అన్ని విభాగాల అధికారులతో కలిసి శనివారం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్ ని బస్తీలో నెలకొన్న సమస్యలను వివరించారు. బస్తీలో మంచినీటి సమస్య, డ్రైనేజీ మ్యాన్ హోల్స్, కెమికల్ నాలా నుండి తీశిన సిల్ట్ ను తీయకపోవడం వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారు అని తెలిపారు. కార్పొ^ంటర్ తో పాటు పర్యటిస్తున్న సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ సమస్యలను త్వరలో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, వాటర్ వర్క్స్ కూకట్ పల్లి సెక్షన్ మేనేజర్ డి.సతీష్, సానిటేషన్ ఎస్ఆర్పి వినయకాంత్ రెడ్డి, రాజీవ్ గాంధీ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి ఎన్ కే నరేష్తో తో పాటు బిఆర్ఎస్ పార్టీ బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి, నాగేష్ గౌడ్, మొహమ్మద్ సోఫీ, షేక్ అరబ్, మొహమ్మద్ వాహెద్, దుర్గేష్ ముదిరాజ్, స్థానిక ప్రజలు, జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిట్టా సునీల్ యాదవ్



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** నూతన సంవత్సరం సందర్భంగా కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర సమన్వ యకర్త జిట్టా సునీల్ యాదవ్ శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించి పూల బుకే అం దించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పట్నం మహేందర్ రెడ్డి కి బండి రమేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు





**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్రెడ్డి ఎమ్మెల్సీ ని, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందర్భంగా శాలువాతో సన్మానం చేసి, పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జశ్వంత్ రావు, (దేశాల్), కూకట్ పల్లి కంటెస్టెడ్ అభ్యర్థి సంజీవరావు, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు మేకల మైఖేల్, బాబురావు, చెన్నయ్య, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 165వ వారం అన్నదానం

**- హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్**



**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):** హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 165వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హెూప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హెూప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 3050 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. హెూప్ చైర్మన్ విజయ్కుమార్ అభిమాని రేణెంగి రవి తిరుపతి నుండి విచ్చేసి అన్నదాన కార్యక్రమంలొ పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో హెూప్ సభ్యులు ఘాలి కృష్ణ, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, వి. విష్ణు, మారం ప్రసాద్, మీసాల పీటర్, ఎ. శంకర్ ముదిరాజ్, ముత్యాల విజయ్కుమార్, షర్ఫోద్దిన్, శ్రీను, ప్రకాష్, సంతోష్, శ్రీదత్తు తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు 'స్టడీ'కి వెళ్తే సక్రమం.. నేడు వెళ్తే వృథానా ?

**- బిఆర్ఎస్ హయాం ఖర్చులపై నోరు మెదపరేం?**

**- అసలు ఏం మాట్లాడుతున్నారో మీకైనా తెలుసా?**

**- ఎమ్మెల్యే మాధవరంపై కాంగ్రెస్ నేత యుగంధర్రెడ్డి ధ్వజం**



**కూకట్పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేటర్లు స్టడీ టూర్లకు వెళ్లినప్పుడు ప్రజాధనం వృథా కాలేదా? నాడు లేని బాధ.. నేడు కాంగ్రెస్ హయాంలో స్టడీ టూర్ అనగానే ఎందుకు గుర్తొస్తోందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్రెడ్డి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అధ్యయన యాత్రల పేరుతో ప్రస్తుత ప్రభుత్వం ప్రజాధనాన్ని వృథా చేస్తోందంటూ ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.

**హాస్యాస్పద విమర్శలు..**

ఎమ్మెల్యే కృష్ణారావు అసలు ఏం మాట్లాడుతున్నారో తెలిసే మాట్లాడుతున్నారా.. లేక తెలియక మాట్లాడుతున్నారా అనే విషయంపై ముందుగా ఆయనకే స్పష్టత ఉండాలని యుగంధర్రెడ్డి ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కార్పొరేటర్లు యాత్రలకు వెళ్తే అది ప్రజాధనం వృథా అనిపించలేదు కానీ.. నేడు కాంగ్రెస్ హయాంలో వెళ్తే మాత్రం వృథా అనిపించడం మీ ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? అని నిలదీశారు. ఎమ్మెల్యే చేస్తున్న విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలు ఈ వ్యాఖ్యలను ఎలా అర్థం చేసుకోవాలో ఎమ్మెల్యేనే సెలవివ్వాలని డిమాండ్ చేశారు. అనవసర విమర్శలు మాని, నిర్మాణాత్మక సూచనలు చేయాలని హితవు పలికారు.

# రాష్ట్రపతి నిలయంలో ప్రారంభమైన 'ఉద్యాన్ ఉత్సవ్ 2026



**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):** ప్రజా భాగస్వామ్యం, సుస్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించనున్న ఉద్యాన్ ఉత్సవ్ 2026 భారత రాష్ట్రపతి శీతాకాల విడిది కేంద్రమైన రాష్ట్రపతి నిలయంలో 2026 జనవరి 3 నుంచి జనవరి 11 వరకు ఉద్యాన్ ఉత్సవ్ 2026 జరగనుంది. పర్యావరణ అవగాహన,ప్రజా భాగస్వా మ్యాన్ని ప్రోత్సహించేందుకు చర్యల్లో భాగంగా ఈ రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వ్యవసాయంలో పెరుగుతున్న మహిళల నాయకత్వానికి ప్రతీకగా సీహెచ్.సృజన, కోసిరెడ్డి లావణ్య రమణారెడ్డి అనే ఇద్దరు అభ్యుదయ మహిళా రైతులు ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేనేజ్ డైరెక్టర్ జనరల్ ఐపీఓఎస్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్, రాష్ట్రపతి భవన్ ప్రజా సంబంధాల అధికారి కుమార్ సమరేష్, రాష్ట్రపతి కార్యాలయం అధికారి డాక్టర్ కే. రజనీ ప్రియ^ం,మేనేజ్ డైరెక్టర్ డాక్టర్ శాలేంద్ర హాజరయ్యారు. మేనేజ్ సహకారంతో వ్యవసా యం,రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రపతి ప్రాంగణాలను ప్రజా భాగస్వామ్యం, పర్యావరణ స్పృహకు శక్తిమంతమైన కేంద్రాలుగా మార్చాలనే గౌరవనీ యులైన భారత రాష్ట్రపతి దార్శనికతకు అనుగుణంగా ఉద్యాన్ ఉత్సవ్ 2026 నిర్వహిస్తున్నారు. వ్యవసాయ ఆవిష్కరణలు, వ్యవస్థాపకత, విలువ జోడింపు కోసం ఒక సమగ్ర వేదికను అందిస్తూ సుమారు 120 మంది ప్రదర్శనకారులతో కూడిన 50 థిమాటిక్ స్టాల్స్ ఈ ఉత్సవంలో ఉన్నాయి. 59 రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్పీఓ) ఉత్పత్తులతో ప్రజలను నేరుగా అనుసంధానించే ఫామ్-టు-ఎంటర్ప్రైజ్ జోన్..నర్సరీ మొక్కలు, జీవ ముడి పదార్థాలను అందించే ప్లాంట్ అండ్ ప్రొడ్యూస్ జోన్.. గిరిజన హస్తకళలు,జీఐ-ట్యాగ్ ఉన్న ఉత్పత్తులు సేంద్రీయ ఉత్పత్తులను ప్రదర్శించే ఎకో బజార్ పోషక విలువలు గల ఉత్పత్తులను ప్రోత్సహించే మిల్లెట్ మండి,అంకుర హబ్.. అధునాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే హరిత విజ్ఞాన కేంద్రం వంటివి ఇక్కడి ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వచ్చే తొమ్మిది రోజులు (2026 జనవరి 3 - 11) ఉదయం 10:00 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు ఉద్యాన్ ఉత్సవ్- 2026ను ప్రజలు ఉచితంగా సందర్శించవచ్చు. ఇక్కడ అన్ని ప్రాంతాల నుంచి పాఠశాల విద్యార్థులు, ప్రజలు, అభ్యుదయ రైతులు,ఇతర భాగస్వాములు ప్రారంభోత్సవంలో ఉత్సహంగా పాల్గొన్నారు.

# రావిరాల గ్రామాన్ని డివిజన్ గా ఏర్పాటు చేయాలి

**- శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ**
**- డిప్యూటీ జోనల్ కమిషనర్ సుమన్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన**
**- తుక్కుగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్**
**- మాజీ వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి**




**మహేశ్వరం, జనవరి 03,(ప్రజా జ్యోతి)**రావిరాల గ్రామాన్ని డివిజన్ గా ఏర్పాటు చేయాలనితుక్కుగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, మాజీ వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి కోరారు. శంషాబాద్ జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ని డిప్యూటీ జోనల్ కమిషనర్ సుమన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, మాజీ వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి,కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి కలిసి శాల తో శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిహెచ్ఎంసి లో విలీనమైన 66వ వార్డు తుక్కుగూడగా 67వ మంఖల్ గా ఏర్పాటు చేశారు. ఒకే రెవెన్యూ పరిధిలోని గ్రామాలకు వార్డు పేర్లు రెండు పెట్టడం పట్ల రావిరాల గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని రెవెన్యూ పరంగా విభజన జరిగితే కచ్చితంగా రావిరాల పేరు ఒక వార్డు కేటాయించాలని విషయంతో పాటు రావిరాల వార్డుకి వార్డులో సర్కిల్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని రావిరాల గ్రామానికి ఒక సుదీర్ఘమైన రెవెన్యూ కలిగి ఉండడం గ్రామానికి అనుసంధానంగా ఔటర్ రింగ్ రోడ్డు ఉండడం డిఫెన్స్ ఆర్ సి ఐ నుండి విశాలమైన రోడ్లు ఉండడం ప్రజల రాకపోకలకు అందుబాటులో ఉండటం వలన గ్రామానికి సర్కిల్ ఆఫీస్ ఏర్పాటు కు ప్రభుత్వ భవనం కూడా అందుబాటులో ఉంది కాబట్టి ప్రజలు డిమాండ్ చేస్తున్న విషయాన్ని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా 67వ వార్డులో విలీనమైన జెన్నాయి గూడ గ్రామాన్ని 66 వార్డులో విలీనం చేయాలని జన్నెగూడెం వాసులతో కలిసి జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. జిహెచ్ఎంసి లో కలిపినప్పటి నుంచి రావిరాల పరిధిలోని ప్రజలు తీవ్ర మంచినీటి కొరతను ఎదుర్కొంటున్నారని మంచినీటి సమస్యని త్వరగా తీర్చాలని గత పాలకవర్గం మున్సిపాలిటీ వ్యాప్తంగా తీర్మానం చేసిన పనులను వెంటనే పూర్తి చేసి ప్రజల సమస్యపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిద్దాం

**- ప్రతి విద్యార్థి కష్టపడే చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి**
**- జ్యోతిరావు పూలే 195వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న**
**- కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు**



**మహేశ్వరం, జనవరి 03,(ప్రజా జ్యోతి)**సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిద్దాం ప్రతి విద్యార్థులు ఉన్నతమైన చదువులో చదువుకోవాలని కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అన్నారు.కందుకూరు మండలం జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో జ్యోతిరావు పూలే 195వ జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలేచిత్రపటానికి కందుకూర్ సర్పంచ్ సరికొండ పాండునివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పాండు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొట్టి మహిళలు ఉపాధ్యాయురాలు విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక ఉద్యమకారిణి సంఘసంస్కర్త రచయిత స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన దారి దీపం విద్యా కాంతి రేఖ సావిత్రిబాయి పూలే ఆమె ఆశయాలను సాధిస్తామని విద్యావంతులుగా తీర్చి దిద్దుతామని అని కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సౌడపు మమత వెంకటేష్ గౌడ్. కందుకూరు బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి. అంజయ్య మహిళా ఉపాధ్యాయులు కందుకూరు గర్ల్స్ హై స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కాంచన సుమిత్ర, శ్రీదేవి వినోదిని, మల్లీశ్వరి,చంద్రకళలను సన్మానించారు. ఉపాధ్యాయులు మల్లికార్జున రావు, కే గోపాల్ బి జైపాల్,దస్తగిరి, శ్రీశైలం,వార్డు మెంబర్లు నిమ్మ రాజశేఖర్ రెడ్డి, మోటి రమేష్, కందడి నరసింహం, ఎడ్ల శ్రీలక్ష్మి, కృష్ణ, ఎడ్ల బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్, మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల ప్రశాంత్, కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్, కందుకూరు మండల ప్రెసిడెంట్ ఆలేటి ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు సరికొండ జగన్ , శ్రీశైలం, బంటారం శ్రీనివాస్స , ఫయాజ్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సల్మాన్. 12వ వాడు అభ్యర్థి రాజు, 8వ వార్డు, గాండ్ల నవీన్ , పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎలివేటెడ్ కారిడార్ పనులతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు

**స్థానిక ఎంపీ చొరవతో కంటోన్మెంట్ లో పనుల ప్రారంభం**
**సీఈఓ అరవింద్ ద్వివేదితో ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న భానుక నర్మద**



**బోయిన్ పల్లి, జనవరి 3 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నిర్మాణంలో ఉన్న ఎలివేటెడ్ కారిడార్ దృష్ట్యా చేపట్టిన రహదారుల మళ్లింపుల కారణంగా కంటోన్మెంట్లోని పలు ప్రధాన రహదారులు ట్రాఫిక్ తీవ్రతతో పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ సమస్యపై సుమారు 15 రోజుల క్రితం స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హెచ్ఎండిఏ అధికారులతో చర్చలు జరిపి, కంటోన్మెంట్ ప్రాంతంలో తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. దీనికి స్పందించిన హెచ్ఎండిఏ అధికారులు హరికృష్ణ, ప్రసాద్ స్థానిక కంటోన్మెంట్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రోడ్ల నిర్మాణ, మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ పనులను పరిశీలించిన కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ అనంతరం మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రోడ్ల మరమ్మత్తులు చేపట్టినందుకు స్థానిక ఎంపీతో పాటు సంబంధిత అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పర్యటన అనంతరం బానుక నర్మద మల్లికార్జున్ కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ ద్వివేదితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రూ.1 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ బోర్డుకు రూ.50 నుంచి రూ.100 కోట్ల వరకు నిధులు రానున్నాయని తెలిపారు. ఆ నిధులతో డ్రైనేజ్‌తో పాటు కాలనీలు, బస్తీల వారీగా ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను దశ ల వారీగా పరిష్కరించాలనే అంశంపై సమావేశంలో చర్చ జరిగినట్లు వెల్లడించారు.



# లావాణి భూములు అమ్మిన కొన్న చట్టరీత్య చర్యలు తప్పు

**- శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్**
**- మదనపల్లి సర్వే నెంబర్ 50 లోని లావాని పట్టాదారులతో భూములు పరిశీలించిన తహసీల్దార్**



**రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి)** లావాణి భూములు అమ్మిన కొన్న చట్టరీత్య చర్యలు తప్పవని శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి లోని సర్వేనెంబర్ 50లో లావాని పట్టా భూములు గతంలో రైతులకు ఇచ్చిందని ఆ భూములను కొందరు అమ్మకాలు కొనుగోలు జరుపుతున్నారని ఫిర్యాదు రావడంతో శనివారం రెవెన్యూ సిబ్బందితో కలిసి సర్వే నంబర్ 50 లోనే లావాని పట్టా భూముల రైతుల తో కలిసి భూములను పరిశీలించిన శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మదనపల్లి సర్వేనెంబర్ 50లోని లావాని పట్టా భూములను పరిశీలించి ఎవరైతే సాగు చేస్తున్నారో వారి పట్టా పాస్ పుస్తకాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఒకవేళ లావాని పట్టా భూములు అమ్మిన కొన్న చట్టరీత్యా నేరమని అన్నారు. ఒకవేళ ఎవరైనా లావాని పట్టా భూములు అమ్మితే వారి నుండి భూములు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తా అన్నారు. ఇప్పటి వరకే కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను కొనుగోలు చేసి ఫ్రీ కాస్ట్ వాళ్లు నిర్మించుకున్నారన్నారు. వాటిని పరిశీలించి త్వరలోనే కూల్చివేసి భూములను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూములు అమ్ముతున్నారని తెలిస్తే శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కృష్ణ, మహిపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తం

**- మియాపూర్ డివిజన్ లో బిజెపి నాయకుల కార్యకర్తల ముఖ్య సమావేశం**



**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):** రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మియాపూర్ డివిజన్ పరిధిలోని అన్ని డివిజన్లలో కాషాయపు జెండా ఎగరాలని డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది డివిజన్లోని శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తల సమావేశం మియాపూర్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అర్బన్ ఇన్చార్జి ఆలే భాస్కర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి శేర్లింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయినటువంటి మైపాల్ రెడ్డి సీనియర్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు బాల్తి అశోక్ రాజమళ్ళ నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్ రావు మనోహర్ ఆకుల మహేష్ కుమారస్వామి విజేందర్ సింగ్ గుండె గణేష్ ముదిరాజ్ కిరణ్ కుమార్ రెడ్డి రాజేష్ గౌడ్ చందు శివారెడ్డి రామకృష్ణారెడ్డి రత్నకుమార్ ఆంజనేయులు నాగేశ్వరరావు డి ప్రసాద్ ఎం సురేష్ శివరాజ్ బాబు వినోద్ కే ప్రసాద్ వెంకట్ సిద్దు ఠాగూర్ వెంకట్ రాము శ్రీధర్ చోటారాం సోను డేవిడ్ ప్రసన్న కమల్ పాండే సత్యనారాయణ అప్పారావు కాసిం రెడ్డమ్మ లక్ష్మి ముఖేష్ రవికాంత్ సుమన్ శీను బజరంగ్దళ్ శ్రీధర్ రెడ్డి అనిల్ దత్తు రవీంద్ర నాయక్ అభి,అన్ని మోర్చా అధ్యక్షులు బీజేవైఎం ఆకుల మన్యం ఓ బి సి మోర్చా బాలు యాదవ్ ఎస్టి మోర్చా రవీందర్ నాయక్ ఎస్సి బసవ శివ మహిళా మోర్చా మాధురి,మైనార్టీ మోర్చా రురాసింగ్,పార్టీ సీనియర్ మహిళా కార్యకర్తలు సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేకల,గొర్ల కాపర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):** కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మేకల,గొర్ల కాపరులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని చుక్కాపూర్ గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వ ర్యంలో చేపట్టిన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం చుక్కాపూర్ గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం శనివారం ప్రారంభించారు.గ్రామంలో మేకలు,గొర్లకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న మేకల,గొర్ల కాపరులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లావణ్య శ్రీను,పశు వైద్య సిబ్బంది నరసింహ,సాజిద్,శివ,సునీల్,జంగయ్య,వార్డు సభ్యులు మరియు గొర్రెలు,మేకల పెంపకదారులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## సావిత్రి భాయ్ పూలె జీవితం మహిళలకు ఆదర్శం

**రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్**

**శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**



**రాజేంద్రనగర్,జనవరి 03 (ప్రజా జ్యోతి)** సావిత్రి భాయ్ పూలె జీవితం మహిళలకు ఆదర్శం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ అన్నారు.సావిత్రి బాయ్ పూలె 195వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సంస్కర్త, కవి మరియు మహిళా హక్కుల ఉద్యమ నాయకురాలు అని అన్నారు .అదేవిదంగా ఆమె మహిళల విద్య, దళితుల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేశారు అన్నారు. అదేవిదంగా ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి ఆమె 1848లో పుణెలో బాలికల కోసం మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ కాలంలో మహిళా విద్యకు తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ, సావిత్రిబాయి మహిళలకు ధైర్యంగా బోధన కొనసాగించారు. బాల్యవివాహాలు, కుల వివక్ష, స్త్రీలపై అణచివేతకు వ్యతిరేకంగా ఆమె అనేక పోరాటలు చేసారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొనమొల శ్రీనివాస్,కోలన్ ప్రదీప్ రెడ్డి,చిన్నగండు రాజేందర్, పారేశ్వరి నరేందర్,రాచమల్ల జయసింహ,హన్మంత్ ముదిరాజ్,వెంకట్ రెడ్డి,గుంటి చరణ్, రమేశ్, జగయ్య,పవిత్ర సాగర్,మురళి గౌడ్,పరంధాములు,మాణిక్ రెడ్డి,గుంటి బాలు,చంద్రశేఖర్ యాదవ్,రమేశ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ జనవరి 3(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ లోని కార్యాలయంలో బౌరంపేట్ ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకా ర సంఘం) వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బీఆ ర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, డైరెక్టర్లు అర్కల జీతయ్య, సర్గారి భీమ్ రెడ్డి, డప్పు కిష్టయ్య, సత్తిరెడ్డి, ఇంద్రసేన రెడ్డి, మహిపాల్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**- మిర్యాల ప్రీతం కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**శేరిలింగంపల్లి నియోజకవర్గం**





**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):**రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియం ప్రాంగణంలో ఘనంగా నిర్వహిం చిన ముగ్గుల పోటీ సంబరాల్లో 108 మంది పార్టీస్పెన్స్తో అంగరంగ వైభవంగా జం ఓగడం జరిగింది.ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ....మన సంప్ర దాయ కళను నిలబెట్ట డంలో మహిళల పాత్ర అమూల్యమైనదని,వారి ప్రతిభను ప్రోత్సహించే విధంగా మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహి ంచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.మహిళల చేతిలో కళ%ా% ముగ్గులలో మన సంస్కృతి ప్రతిబింబంగా నిలుస్తాయని,మహిళల సృజనాత్మకతే ముగ్గుల అంద ం%ా% అదే మన సంస్కృతి గర్వం అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆమెకి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరే టర్ రాగం నాగేందర్ యాదవ్,చందా నగర్ కార్పొరేటర్ రఘునాథ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు,రఘునందన్ రెడ్డి, సునీత ప్రభాకర్ రెడ్డి,ఊరేటీ వెంకట్ రావు,అంతిరెడ్డి, సౌందర్య రాజన్, శ్రీహరి,అయాజ్ ఖాన్,మూర్తి,విష్ణుమూర్తి , శాంతా పార్వతి,సంగీత, రజని, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను వసుళ్ళలో అలసత్వం తగదు

**పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**-శంషాబాద్ జోనల్ జిహెచ్ఎంసి కమిషనర్ చంద్రకళ**

**శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో 4 సర్కిళ్ల అసిస్టెంట్ కమిషనర్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం**



**రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి)** ఆస్తిపన్ను వసుళ్ళలో అలసత్వం తగదని నిబద్ధతతో పనిచేయాలని శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కే. చంద్రకళ పేర్కొన్నారు.గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో శంషాబాద్ జోనల్ పరిధిలోని 4 సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్లు రెవెన్యూ టాక్స్ ఇన్స్పెక్టర్ బిల్ కలెక్టర్ తో ఆస్తి పన్ను వసూళ్లు పారిశుధ్యం పై శనివారం శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కే చంద్రకళ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ జోనల్ పరిధిలోని ఆదిభట్ల, బడంగ్ పేట్, జలపల్లి, శంషాబాద్ నాలుగు సర్కిళ్ల పరిధిలో 1 లక్షల 60 వేల 986 ఇంటి నెంబరు ఉండగా, వీటి ద్వారా ఆస్తి పన్ను 17042.12 లక్షలు రావలసి ఉంది, కానీ ఇప్పటివరకు కలెక్షన్ 5458.38 లక్షలు మాత్రమే వసూలు అయ్యాయని,మిగతా 11583.74 లక్షల రూపాయలు బ్యాలెన్స్ వసూలు చేయాల్సి ఉంది. మిగిలి ఉన్న ఆస్తి పన్ను మార్చి 31 లోపు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆస్తి పన్ను జిహెచ్ఎంసి ఆన్లైన్ పేమెంట్స్ రూపంలో చెల్లించాలన్నారు. పారిశుద్ధ్యం పై కూడా ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ఎక్కడ చెత్తా కనిపించకుండా శుభ్రం చేయాలన్నారు. విధి నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు రెవెన్యూ, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగులు

**- ఆర్టీసీ బస్సులో మర్చిపోయిన ల్యాప్‌టాప్ బ్యాగ్, నగదును ప్రయాణికుని అందించారు**

**- తన ల్యాప్‌టాప్ బ్యాగు, నగదును తనకు సేఫ్ గా అందించినందుకు ఆర్టీసీకి రుణపడి ఉంటా**

**-ప్రయాణికులు శ్రీనివాస్ శర్మ**




**రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి)** ఆర్టీసీలో ప్రయాణించిన ఓ ప్రయాణికుడు తన ల్యాప్‌టాప్,కొంత నగదు తోపాటు బ్యాగులు ఆర్టీసీ బస్సులో పెట్టి మర్చిపోయి దిగిపోయిన ఘటన శంషాబాద్ చేసుకుంది.వివరాల్లోకి వెళితే మహేశ్వరం నుంచి శ్రీనివాస్ శర్మ అనే ప్రయాణికుడు ఆర్టీసీ (%జూ 08 % 0057) శంషాబాద్ లో తన దెగ్గర ఉన్న ల్యాప్‌టాప్,కొంత నగదు తోపాటు బ్యాగులు ఆర్టీసీ బస్సులో పెట్టి మర్చిపోయి దిగిపోయి శంషాబాద్ డిపోలో దిగిపోయాడు వెంటనే తెరుకొని శంషాబాద్ డిపో లోని సేఫ్టీ గార్డ్ నాగరాజుకు తెల్పడంతో వెంటనే టికెట్ ఆధారంగా మహేశ్వరం డిపోకు చెందిన బస్సుగా గుర్తించి దాని కండక్టర్ రవికి ఫోను ద్వారా సమాచారం ఇవ్వడంతో బస్సులో ఎన్నిక సీట్లో ఉన్న ల్యాప్‌టాప్ బ్యాగును కండక్టర్ గుర్తించారు. దాన్ని తీసుకొని ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగులు ప్రయాణికుడు శ్రీనివాస్ వర్మ కు కండక్టర్ డ్రైవర్ సేఫ్టీ వార్డెన్ నాగరాజు తో కలిసి అందించారు.ప్రయాణికుడు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ తాను ఆర్టీసీ బస్సులో మర్చిపోయిన ల్యాప్‌టాప్ బ్యాగును అందులో ఉన్న నగదును కూడా తనకు సురక్షితంగా అందించినందుకు కండక్టర్ డ్రైవర్ తో పాటు ఆర్టీసీ సమస్యకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని, ఎప్పుడూ నేను ఆర్టీసీకి రుణపడి ఉంటాను అన్నారు.

# భారాస కార్యకర్తలు అధైర్య పడొద్దు చిర్రా రవీందర్ యాదవ్

- కండువాలు మార్చే బ్యాచ్ ల మాటలు నమ్మొద్దు
-కష్టపడిన వారికి టికెట్ లు దక్కుతాయి
- పార్టీ బలోపేతం కోసమే చేరికలు

**శేరిలింగంపల్లి నియోజకవర్గంపై అధిష్టానం ప్రత్యేక దృష్టి**

**పార్టీ జెండా మోసిన వారికే టికెట్లు**

**కొత్తగా చేరిన వారి విధానాలను పార్టీ గమనిస్తుంది**

**పార్టీ బలోపేతం దిశగా అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది**



**శేరిలింగంపల్లి, జనవరి 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని భారాస శ్రేణులు అధైర్య పడొద్దని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసమే చేరికలు ఉంటాయని స్పష్టం చేశారు.కాంగ్రెస్, బీజేపీ నుంచి భారాసలోకి వచ్చే నేతలను స్వాగతిద్దామన్నారు. అధిష్టానం నిర్ణయాన్ని అందరూ పాటించాలన్నారు. పార్టీలు మారే వారిని అధిష్టానం గమనిస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంపై గులాబీ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతిది గమనిస్తున్నారని,పార్టీకి నష్టం చేసే వారిని చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భారాస పార్టీ జెండా మోసిన వారికే టికెట్లు దక్కుతాయని చెప్పారు. కండువాలు మార్చే బ్యాచ్ ల మాటలు నమ్మొద్దని, వారి ట్రాప్ లో పడి అధైర్య పడొద్దని చిర్రా రవీందర్ యాదవ్ సూచించారు. కష్టపడిన వారికి టికెట్ లు దక్కుతాయని, అధిష్టానం ప్రతి వ్యక్తిని గమనిస్తూ వస్తుందని తెలిపారు. పార్టీ బలోపేతం దిశగా అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. భారాసకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తిరుగు లేదన్నారు. అందుకే ఇతర పార్టీల నుంచి నేతలు తమ పార్టీలోకి వస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నుంచి సైతం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. ముఖ్యంగా ఇతరుల ట్రాప్ లో పడి పార్టీకి నష్టం జరిగే చర్యలు చేయకుండా గులాబీ శ్రేణులు సంయమనం పాటించాలని శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. అధినేత కేసీఆర్ మార్గదర్శకంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో గ్రేటర్ లో గులాబీ జెండాను ఎగరవేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్**

**తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్**



**రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి)** శ్రీవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.శనివారం తెల్లవారుజామున తిరుమల లో వైకుంఠ ద్వారం ద్వారా ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండలం ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నానట్లు తెలిపారు. తనతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వైకుంఠ ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న గోల్కొండ పిఏసిఎస్ చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్,సీనియర్ నాయకులు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి,రాజు గౌడ్,శ్రీధర్ గౌడ్,ధనపాల్ రెడ్డి,వెంకటయ్య గౌడ్,జగన్ మోహన్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్,రవి కాంత్ రెడ్డి,మాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 26వ అఖిల భారత పోలీసు బ్యాండ్ పోటీలో స్వర్ణ పతకాన్ని సాధించిన సిఐఎస్ఎఫ్ మహిళా బ్యాండ్

## - గెలుపొందిన సిఐఎస్ఎఫ్ మహిళ బ్యాండ్ అధికారులకు అవార్డులు అందజేత



**రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి)** సిఐఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక గొప్ప కార్యక్రమంలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ డైరెక్టర్ జనరల్, ఫోర్స్ హెడ్ క్వార్టర్స్ మరియు ఢిల్లీలోని సిఐఎస్ఎఫ్ యూనిట్ల సీనియర్ అధికారుల సమక్షంలో సిఐఎస్ఎఫ్ మహిళా బ్యాండ్‌ను సత్కరించారు. 2025 డిసెంబర్ 16 నుండి 20 వరకు సికింద్రాబాద్‌లో జరిగిన 26వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీలో బ్యాండ్ అసాధారణ విజయాన్ని గౌరవించేందుకు ఈ వేడుకను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బృందం క్రమశిక్షణ, ఖచ్చితత్వం మరియు వృత్తిపరమైన నైపుణ్యంతో కూడిన అత్యుత్తమ ప్రదర్శనను అందించింది. మన దేశంలో కొన్ని మహిళా బ్యాండ్‌లు మాత్రమే అందుబాటులో ఉండటం గమనార్హం.ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పోటీలో, సిఐఎస్ఎఫ్ మహిళా బ్యాండ్ 01 బ్యాండ్ మాస్టర్, 33 మంది ప్రధాన బ్యాండ్ సిబ్బంది మరియు 02 రిజర్వ్ సభ్యులతో అత్యున్నత గౌరవాలను గెలుచుకుంది, మహిళా బ్రాస్ బ్యాండ్ విభాగంలో బంగారు పతకం, మొత్తం మీద ఉత్తమ మహిళా కంటింజెంట్ అవార్డు మరియు లిడియా చింగ్బియాక్సియం గెలుచుకున్న ఉత్తమ కండక్టర్ (బ్యాండ్ మాస్టర్) అవార్డును గెలుచుకుంది.అవార్డు గెలుచుకున్న బృందానికి అసిస్టెంట్ కమాండెంట్ (డిఎంఆర్సి) భావన యాదవ్ టీమ్ మేనేజర్‌గా నాయకత్వం వహించారు. ఈ బృందానికి ఎఎస్ఐ/ ఇఎస్బ్ అరుణ్ చెత్రి నిపుణులైన శిక్షణ మరియు శిక్షణ ఇచ్చారు, ఆరుగురు గురువుల అంకితభావంతో, సంగీత సమన్వయం, ఉత్సవ ప్రదర్శన యొక్క ఉన్నత ప్రమాణాలను నిర్ధారిస్తారు.

# గ్రామ అభివృద్ధే మా అంతిమ లక్ష్యం

**- చీపునుంతల సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న**



**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో చీపునుంతల గ్రామ సర్పంచిగా అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని చీపునుంతల సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్నలు అన్నారు.గ్రామంలో శనివారం పరిసరాల పరిశుభ్రతలో భాగంగా డోజరు సహాయంతో రోడ్లపై మట్టని తొలగించడం జరిగింది.గ్రామంలోని ప్రజల నివాసాలకు అనుకొని ఉన్న చెత్తకుప్పలను,పెంటలను డోజర్ ద్వారా శుభ్రపరిచారు.గ్రామంలో చెత్తను ఇంటి పరిసర ప్రాంతాలలో వేయకుండా చెత్తను చెత్త ట్రాక్టర్ లో వేసి సహకరించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండి రాజకీయ పార్టీలకతీతంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మీసాల చెన్నయ్య,భోళ్ల శివ,చంద్రమౌళి,వాటర్ మెన్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అక్రమ అరెస్టులా

**-రంగారెడ్డి జిల్లా ఏఐటిసియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

**తెలంగాణ ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్(ఎఐటియుసి) రాష్ట్ర కమిటీ చలో అసెంబ్లీ పిలుపు**

**చలో అసెంబ్లీకి వెళ్లకుండా నాయకుల ముందస్తు అరెస్టులు, పోలీస్ స్టేషన్ కు తరలింపు**





**రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి)** ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అక్రమ అరెస్టులు చేస్తారా అని రంగారెడ్డి జిల్లా ఏఐటిసియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మండిపడ్డారు.తెలంగాణ ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్(ఎఐటియుసి) రాష్ట్ర కమిటీ చలో అసెంబ్లీ పిలుపు ఇవ్వడంతో శనివారం రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ని ఉదయం5 గంటలకే ముందస్తు అరెస్ట్ చేసి మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధం.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరసన తెలుపుకోవడానికి స్వేచ్ఛ సౌకర్యం కల్పిస్తున్నామని చెపుతూనే నిర్బంధాలు విధించడం దారుణం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే రెండు సంవత్సరాలు పూర్తయిన ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.12000/-లు ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ రోజు వరకు కూడా రాష్ట్రంలోని ఒక ఆటో డ్రైవర్ కు అమలు చేయలేదని పేర్కొన్నారు.రాష్ట్రంలోనీ ఆటో మరియు రవాణా రంగా కార్మికులకు (డ్రైవర్స్) సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని అన్నారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు.ఆటో డ్రైవర్లకు 50 సంవత్సరాలు నిండిన వారందరికీ వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి మాటలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్లు జైపాల్ రెడ్డి మా యొక్క నాయకుని ముందస్తు అరెస్టు చేశారని సమాచారం తెలుసుకొని మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ కు డ్రైవర్ల అందరూ పెద్ద ఎత్తున చేరుకున్నారు. వెంటనే విడిచి పెట్టాలని అన్నారు. పోలీసులు మధ్యాహ్నం 2 గంటలకు సొంత పూచుకతపై విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అంజి, మహేష్ యాదవ్, నిరంజన్, మాధవులు, రాజు, గోపాల్, రాజేష్, వెంకటేష్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐజి కాలనీలో సీసీ రోడ్ల శంకుస్థాపన

**- చేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి**

**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం,భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో రూ.1.43 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మరియు భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాలనీలో అవసరమైన ప్రాంతాల్లో ప్రాధాన్యత క్రమంలో సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ సొసైటీ డైరెక్టర్లు, సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సావిత్రి బాయ్ పూలే స్ఫూర్తితో మహిళలు రాణించాలి

### మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి.



**కుత్బుల్లాపూర్ జనవరి 3(ప్రజా జ్యోతి)**సంఘ సంస్కర్త,మొదటి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రి భాయ్ పూలే 192 జయంతి సందర్భంగా నేడు మక్దూమ్ నగర్ సిపిఐ కార్యాలయం లో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నివాళు లు అర్పించి హైమావతి మాట్లాడుతూ నాడు స్త్రీ విద్యను నిరాకరించిన బ్రాహ్మణ మనువాదులను ఎదిరించి స్త్రీలకు విద్యను అందించాలనే ధృడ నిశ్చయంతో ప్రాణాలను లెక్కచేయ్యకుండా విద్యను అందించిందని అదే స్ఫూర్తితో నేటి మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రవ ుంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి,మహిళా సమాఖ్య నాయకు రాలురజిత పటేల్, లలిత,మహేశ్వరి,చంద్రకళ,బేబీ,నిం మ్రల,సుజాత,లక్ష్మి,ఉమా,అ క్షర,స్రవంతి,అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐజి కాలనీలో సీసీ రోడ్ల శంకుస్థాపన

### - చేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి



**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం,భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో రూ.1.43 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మరియు భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాలనీలో అవసరమైన ప్రాంతాల్లో ప్రాధాన్యత క్రమంలో సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ సొసైటీ డైరెక్టర్లు, సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెద్ద షాపూర్ గ్రామంలో ప్రారంభం అయిన ఎన్ఎస్ఎస్ శిభిరం



రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజేంద్రనగర్ (శంషాబాద్) విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని పెద్ద షాపులు గ్రామంలో గ్రాయ సర్పంచి సునీత సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు. గ్రామంలో సాంఘిక సామాజిక అవగాహన సదస్సులను పర్యావరణం పరిరక్షణ లాంటి విషయాలపై, విద్యార్థి దశ నుండి వారి అలవాట్లను మంచిగా ఎలా మలుచుకోవాలి అనే విషయాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని దానిపై ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ హిమబిందు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఎ సర్ డాక్టర్ దుర్గాభవాని, ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ, గ్రామ ఉప సర్పంచ్ తాళ్లపల్లి నందు,మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, నాయకులు జిల్లా జగదీశ్వర్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ పాషా, పాంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి,వార్డు సభ్యులు కిషోర్,జిల్లా శ్రీను, హనుమంతు చంద్రకాంత్, పవన్, ఆనంద్, మల్లేష్ నవీన్,యాదయ్య, బాలకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ జనవరి 3(ప్రజా జ్యోతి)** 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ – 2 లోని రింగ్ రోడ్డులో నిర్వహించిన చింతల్ పద్మశాలి సంఘం ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా రూపొందించిన పద్మశాలి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా మెమోంటోలు, నియామక పత్రాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.... మనమంతా సంఘ జీవులం. అందరూ ఐకమత్యంతో ఉండి ముందుకు సాగినపుడే అభివృద్ధి సాధ్యమన్నారు. పద్మశాలి సంఘం సామాజిక, సాంస్కృతిక, విద్యా రంగాల్లో ఎంతో చైతన్యవంతమైన సంఘమని, చదువు పట్ల శ్రద్ధ ఉండి చదువుకోలేని పిల్లలకు, అనాధ పిల్లలను చేరదీసి వారిని విద్యలో ప్రోత్సహించినట్లయితే సంఘానికి మంచి పేరు వస్తుందన్నారు. పద్మశాలి సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం చింతల్ పద్మశాలి సంఘం చీఫ్ ప్రెసిడెంట్ పి. సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే సత్యనారాయణ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్



నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, చింతల్ పద్మశాలి సంఘం చీఫ్ అడ్వైసర్ పెద్ది మల్లేశం, చీఫ్ ప్రెసిడెంట్ పి. సత్యనారాయణ, అధ్యక్షులు ఎస్.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.శివ కుమార్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, రమణా రెడ్డి, ఆంజనేయులు, జల్దా లక్ష్మీనాథ్, అజయ్ చారి, వెంకటేష్, నాగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి.

**కుత్బుల్లాపూర్ జనవరి 3(ప్రజా జ్యోతి)**సంఘ సంస్కర్త,మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే 192 జయంతి సందర్భంగా నేడు మక్దూమ్ నగర్ సిపిఐ కార్యాలయం లో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి హైమావతి మాట్లాడుతూ నాడు స్త్రీ విద్యను నిరాకరించిన బ్రాహ్మణ మనువాదులను ఎదిరించి స్త్రీలకు విద్యను అందించాలనే ధృడ నిశ్చయంతో ప్రాణాలను లెక్కచేయ్యకుండా విద్యను అందించిందని అదే స్ఫూర్తితో నేటి మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి,మహిళా సమాఖ్య నాయకురాలు రజిత పటేల్,లలిత,వ ుహేశ్వరి,చంద్రకళ,బేబీ,నిర్మల,సుజాత,లక్ష్మి,ఉమా,అక్షర,స్రవంతి,అక్షయ తదితరులు పాల్గొన్నారు.ువు నేర్చుకొని అణగారిన మహిళలకు చదువు చెప్పిన గొప్ప స్ఫూర్తి చెట్టిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని అన్నారు. ఆమె జీవితాంతం మహిళల అభ్యునతకి పాటు పాడింది నిజమైన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అన్ని అన్నారు. కనుక సావిత్రి బాయి పూలే ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి, యాదగిరి, శివ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే సేవలు మరువలేనివి

### - ఈ దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి భాయి పూలే

### - అసమానతలపై సావిత్రి భాయిపూలే పోరాటం అమోఘమైనది

### - తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్

**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):** సమాజంలోని అసమానతలపై పోరాడిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ నాయకులతో కలిసి హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట ్లాడుతూ భారతదేశంలోని అణగారిన,అంటరాని కులాలకు అక్షరాన్ని అందించిన ఘనత సావిత్రిబాయి పూలేదని వారన్నారు.వితంతువులు,మహిళల కోసం ప్రత్యేక



పాఠశాలలు ప్రారంభించి సమాజంలోని అసమానతలపై పోరాడిన దిశాళిఅనీ అమె సేవలను గుర్తు చేశారు.సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన కులాలకు అక్షరాన్ని అందించడం కోసం ఎన్నో అవమానాలు ఎదుర్కొని విద్య అందించడం కోసం ఎన్నో పోరాటాలు చేయాల్సి వచ్చిందని వారు గుర్తు చేశారు.సావిత్రిబాయి పూలే ఆశయాలను అందరూ కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలోని ఉపాధ్యాయనీయులకు శాలువా,పూలమాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,కిసాన్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి,ఉపసర్పంచ్ నూకం కోటేశ్వర్,వార్డు మెంబర్లు పోతుగంటి కుమార్,పెరుమండ్ల మల్లేశ్వరి జంగయ్య,ఇటముని వెంకటేష్,నాయిని లక్ష్మీకాంత్ పాఠశాల మరియు కళాశాల ఉపాద్యాయులు తదితరులు ఉన్నారు.

## న్యూ బోయినపల్లిలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ

### అయ్యప్ప పూజలో పాల్గొన్న జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్

**బోయినపల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి):**న్యూ బోయినపల్లి సంజీవయ్య నగర్ లోని సంజీవయ్య నగర్ కమ్యూనిటీ హాల్లో శనివారం అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నివేదన, పంచామృత అభిషేకం, భజ నలు, కీర్తనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు .అనంత రం జంపన ప్రతాప్ మాట్లాడుతూ, మండల దీక్ష రోజులలో నియమ నిష్టలతో కఠిన ఉప వాస దీక్షలు చేసి అయ్యప్ప స్వామిని దర్శిస్తే భక్తులపై స్వామి కరుణ కటాక్షాలు కురిపిస్తారని అన్నారు. అయ్యప్ప స్వామి భక్తి ద్వారా శాంతి, శ్రేయస్సు, ఆత్మవిశ్వాసం



లభిస్తాయని పేర్కొన్నారు.ఈ మహా పడి పూజ కార్యక్రమంలో ముప్పిడి మధుకర్, కొండల్ యాదవ్, పవన్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# యువత దేశ అభివృద్ధిలో రాణించాలి

**- చదువుతోపాటు జ్ఞాన మందించే క్రమశిక్షణ కలిగినది ఏబీవీపీ మాత్రమే**
**- త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి**
**శంషాబాద్ లో 44వ రాష్ట్ర ఏబీవీ మహాసభలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి**
**ఏబీవీపీ రాష్ట్ర నూతన అధ్యక్షులు రావుల కృష్ణ, కార్యదర్శిగా మాచర్ల రాంబాబు ఎన్నిక**






**రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి)** యువత దేశ అభివృద్ధిలో రాణించాలని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా రావుల కృష్ణ, కార్యదర్శిగా మాచర్ల రాంబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఏబీవీపీ రాష్ట్ర 44వ మహాసభలను క్యాండిల్ వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూయువత దేశ అభివృద్ధిలో దూసుకెళ్లాలని అన్ని రంగాల్లో యువత రాణించాలని పిలుపునిచ్చారు. చదువుతోపాటు జ్ఞాన మందించే క్రమశిక్షణ కలిగిన సమస్త ఏదైనా ఉందంటే అది కేవలం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత సంఘటన మంత్రి ఆశిష్ చౌహాన్, దక్షిణ క్షేత్ర సంఘటన మంత్రి చెరిగే శివకుమార్, ప్రాంత సంఘటన మంత్రి విష్ణువర్ధన్, గ్రేటర్ హైదరాబాద్ సంఘటన మంత్రి రాజశేఖర్, శంషాబాద్ విభాగ్ సంఘటన మంత్రి మల్లికార్జున్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీరామ్, లా ఫామ్ కన్వీనర్ సాయి చరణ్ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్, జిల్లా కన్వీనర్ పవన్ జగదీష్, ఎస్ఎఫ్డి ప్రాంత కో కన్వీనర్ ప్రదీప్, నగర కార్యదర్శి భరత్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పండుగల నేపథ్యంలో ప్రయాణికుల అవగాహన

**-భద్రతా నియమాలపై ప్రయాణికులకు వివరాలు అందిస్తున్న సీఐ బి.ఎస్. సరస్వత్**



**సికింద్రాబాద్ / బోయిన్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి):** రాబోయే పండుగల నేపథ్యంలో ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో శనివారం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ , గవర్నమెంట్ రైల్వే పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రయాణికులకు పలు కీలక భద్రతా సూచనలు అందించారు. ముఖ్యంగా ప్రయాణ సమయంలో అన్యులిచ్చే ఆహార పదార్థాలను స్వీకరించకూడదని, విలువైన వస్తువులు వెంట తీసుకువెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, రైలు తలుపుల వద్ద కూర్చోవడం లేదా నిలబడడం ప్రమాదకరమని అధికారులు వివరించారు.అలాగే రైల్వే ప్రయాణంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా తక్షణ సహాయానికి రైల్వే టోల్ ఫ్రీ నంబర్ 139ను సంప్రదించాలని ప్రయాణికులకు సూచించారు.రైల్వే పట్టాల సమీపంలో పిల్లలు గాలిపటాలు ఎగరేయడం, పట్టాలపై ఇనుప రాడ్లు, రాళ్లు వంటి వస్తువులు ఉంచడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఇవి ప్రయాణికుల ప్రాణ భద్రతకు ముప్పుగా మారుతాయని అధికారులు హెచ్చరించారు. ఇటువంటి చర్యలు చట్టపరమైన నేరాలుగా పరిగణించబడతాయని స్పష్టం చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో బి.ఎస్. సరస్వత్ సీఐ, ఎం. వెంకట రెడ్డి ఎస్ఐ, సాయి ఈశ్వర్ గౌడ్ పాల్గొని ప్రయాణికులకు స్వయంగా అవగాహన కల్పించారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

**-ఆర్టీఏ మెంబెర్ జైపాల్ రెడ్డి**
**- తూముకుంటలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలపై అవగాహన ర్యాలీ**





**శామీర్ పేట్, జనవరి 03,(ప్రజాజ్యోతి)**రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తుంకుంట లో మూడవ రోజు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలపై సాయి తేజ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.....రోడ్డు సిగ్నల్స్ ను కచ్చితంగా పాటించాలని,కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలన్నారు. ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలనీ, వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూ దదని చెప్పారు.ఈ అవగాహన కార్యక్రమాలు యువతతో పాటు సామాన్య ప్రజల్లో రోడ్డు భద్రత పై చైతన్యం పెంపొందించేందుకు, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంవి ఏఎమ్వీ ఐ కిరణ్ కుమార్,మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్,అల్వాల్ సొసైటీ డైరెక్టర్ మొగుళ్ళు శ్రీనివాస్ రెడ్డి,సాయి తేజ కాలేజీ ఇన్‌చార్జ్ రవి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మన్నే బిక్షపతి,టీఆర్ రవీందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలకూర్తి భాను చందర్,కత్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చదువు కావాలని పోరాటం చేసిన చదువు తల్లి సావిత్రి బాయి పూలే.



**కుత్బుల్లాపూర్ జనవరి 3(ప్రజా జ్యోతి)**సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా నిజాంపేట్ లో సిపిఐ ఆధ్వర్యంలో సావిత్రి బాయి చిత్రపటానికి పువ్వుల మాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. సిపిఐ సీనియర్ నాయకులు కె. యేసు రత్నం, సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే 1831 జనవరి 3వ తేదీన మహారాష్ట్ర లో జన్మించారు అన్ని అన్నారు. తన భర్త జ్యోతి రావు పూలే వద్ద చదసావిత్రి బాయ్ పూలే స్ఫూర్తితో మహిళలు రాణించాలి

## బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):**తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన 4వ వార్డు సభ్యులు కటికెల మధుసూదన్ యొక్క మాతృమూర్తి కటికెల బాలమణి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మధ్యాహ్నం పరమపదించారు.గ్రామ మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి మనో ధైర్యాన్ని కల్పించారు.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.3వేలు గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది.అలాగే గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బాధిత కుటుంబానికి రూ.2వేల రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ కటికెల భీమమ్మ యాదయ్య,మాజీ సర్పంచ్ మణెమ్మ యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,వార్డు సభ్యులు కాకి రాము,సప్పిడి సునీత,పేరుమల్ల నరేష్ నాయకులు మీసాల రాములు,జానయ్య,ఆంజనేయులు,జంగయ్య,కటికల పెంటయ్య, మయువ నాయకులు కటికెల కొమురయ్య,చిల్కం శేఖర్,రొయ్యల మహేష్,రొయ్యల చిన్నయ్య,శివ,వెంకటేష్,పాండు,పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కే. చంద్రకళ**
**ఆరంగర్ లోని హనుమాన్ ఆయంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ప్రత్యేక పూజలు**



**రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి)** హనుమంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కే. చంద్రకళ అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆరాంఘర్ లోని హనుమాన్ దేవాలయంలో శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కే. చంద్రకళ హనుమాన్ భగవాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేసి, శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్లో ప్రజాసేవలో విశిష్టమైన కీర్తిని పొందుతూ సర్వత్ర విజయాలు సాధించాలని పండితులు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ హనువ న్ స్వామి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యా తో ఉండేవిధంగా హనుమాన్ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయం పండితులు గణేష్ జోషి మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జెకె కలెక్షన్స్ గ్రాండ్ ఎక్స్పో సేల్ ప్రారంభం..

### న్యూ ఇయర్ సంక్రాంతి బంపర్ ఆఫర్లతో వినియోగదారుల ఆకర్షణ..




**కాప్రా, జనవరి 3 (ప్రజాజ్యోతి)**కాప్రా పరిధిలోని ఈసీఐఎల్ హైటెన్షన్ రోడ్డుపై ఉన్న సాయి గంగా కల్యాణ మండపంలో జెకె కలెక్షన్స్ ఆధ్వర్యంలో గ్రాండ్ ఎక్స్పో సేల్ ఘనంగా ప్రారంభమైంది. న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలను పురస్కరిం చుకుని ఈ ప్రత్యేక అమ్మకాల ను జనవరి 3 నుంచి జనవరి 8 వరకు నిర్వహిం చన ున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఎక్స్పోలో మహిళలకు హ్యాండ్ బ్యాగులు, టీ–షర్టులు, జీన్స్ ప్యాంట్లు, కుర్తీలు, సారీస్, కిడ్స్ వేర్, మహిళలకు అతి తక్కువ ధరకు ఆఫ ర్లలో ఉన్నటువంటి బ్రాండెడ్ ప్రీమియం క్వాలిటీ దుస్తులు లభిస ున్నట్లు నిర్వా హకులు తెలిపారు. పరిమిత కాల పరిమిది ఆఫర్‌గా మహిళలకు హ్యాండ్ బ్యాగ్ తో పాటు ఇతర వస్త్రాలు అతి తక్కువ ధరలకు, అలాగే టీ–షర్టులు సహా ఇతర వస్త్రాలు ప్రత్యేక రాయితీలతో విక్రయిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన వస్తువులు, ట్రెండీ డిజైన్లు, పండుగ సీజన్‌కు తగ్గ కలెక్షన్లు, మెన్స్ వేర్, కిడ్స్ వేర్, మహిళలకు ప్రత్యేక ఆఫర్లతో అన్ని రకాల బ్రాండెడ్ ప్రీమియం దుస్తులు లభిస్తున్నాయని, కొనుగోల ుదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రాజేంద్రనగర్ లోని పిజెటిఎయులో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### - పాల్గొని నివాళులు అర్పించిన పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య



**రాజేంద్రనగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి)** సావిత్రిబాయి పూలే జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలదండ వేసి పుష్పాంజలి ఘటించారు.పిజెటిఎయు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది సావిత్రిబాయి చిత్రప టం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అడుగు జడలు ప్రతి ఒక్కరు నడవాలి ఎనుగంటి మధుసూదన్ రెడ్డి



**(షాబాద్ ప్రతినిధి జనవరి 3 ప్రజా జ్యోతి)**భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా షాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదనరెడ్డి రెడ్డి ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులర్పించారు. మహిల విద్య కోసం సావిత్రీ బాయి త్యాగం, విద్యనే ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం పోరాడిన వారి జీవితం అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. మధుసూదనరెడ్డి రెడ్డి .సావిత్రీ భాయి పూలే ఆశయాలను కొనసాగిస్తూ జ్ఞాన దీపాలను వెలిగిస్తూ విలువల బాటలో విద్యార్థులను నడిపిస్తున్న ప్రతి మహిళా ఉపాధ్యాయురాలికి చైర్మన్ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ' శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ దండు రాహుల్ విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సర్పంచ్ అమీర్పేట్ సబిత గోవర్ధన్ రెడ్డి

**(షాబాద్ ప్రతినిధి జనవరి 3 ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ దే యమని మల్లారెడ్డి కూడా సర్పంచ్ అమీర్పేట్ సబిత గోవర్ధన్ రెడ్డి. శనివారం షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి వేగం పెరిగిందన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, 200 యూనిట్ల వరకు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ సేవలు, పొందుతున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. గ్రామంలో కూడా సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో నిధులు కేటాయించినట్లు గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ సృజన, పంచాయతీ కార్యదర్శి దీప లత, ఉప సర్పంచ్



మాణిక్యం, వార్డు మెంబర్లు పెదేటి జంగయ్య, ఒగ్గు బాలరాజ్ ,దివ్య ,జ్యోతి, సి సి బాలరాజ్, వివో జ్యోతి, అంగన్వాడి టీచర్ పద్మ గ్రామస్తులు రాజలింగం గౌడ్, అనంత రెడ్డి ,నరసింహులు, మిట్టు ,చంద్రయ్య ,లక్ష్మమ్మ, సువర్ణ ,అంజమ్మ ,సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

### - ఎంపీని కలిసిన గట్టుఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు

### - హైమాక్స్ లైట్లు,బీటి రోడ్లు మంజూరు చేయాలని ఎంపీకి వినతి



**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):** గట్టుఇప్పలపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవిని గట్టుఇప్పలపల్లి కాంగ్రెస్ నాయకులు కోరారు.శనివారం హైదరాబాదలోని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవిని ఆయన నివాసంలో గట్టుఇప్పలపల్లి కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎంపీని శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గ్రామ అభివృ ద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీని కోరారు.గ్రామంలో ఐమాక్స్ లైట్లు అలాగే గట్టుఇప్పలపల్లి నుండి బల్సులపల్లి మరియు దొంగ రోడ్డు వరకు బీటి రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీకి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సం దర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించి త్వరలోనే గ్రామ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా అండగా ఉంటానని సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ వైస్ ఎంపీపీ మ్యాక శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిన్నాల దామోదర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొండలపల్లి ప్రశాంత్ రెడ్డి,వార్డు సభ్యులు రాజశేఖర్,యువ నాయకులు మధుసూదన్ రెడ్డి,మ్యాక రాజవర్ధన్ రెడ్డి,ఏదుల శంకర్,మచందర్ తదితరులు ఉన్నారు.

# మహిళా జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే

### - ఖానాపూర్ సర్పంచ్ దుగ్గపురం అనిత శ్రీనివాస్

**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):** అణగారిన మహిళల జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే అని ఖానాపూర్ సర్పంచ్ దుగ్గపురం అనిత శ్రీనివాస్ అన్నారు.శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా విద్యా వేత్త సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఖానాపూర్ సర్పంచ్ దుగ్గపురం అనిత శ్రీనివాస్ హాజరై సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి,ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సావిత్రి బాయి పూలే మహిళా విద్య కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయురాలని పేర్కొన్నారు.ఆమె వేసిన బాటలోనే నేటి సమాజం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు.చదువే నిజమైన ఆయుధమని,విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఇటీవల స్థానిక



సంస్థల ఎన్నికలలో నూతన ఎన్నికైన సర్పంచ్ దుగ్గపురం అనితా శ్రీనివాస్‌ని ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీలత,ప్రవీణ్ కుమార్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల 43 రోజుల అల్పాహార సేవ ముగింపు

**బోయిన్‌పల్లి, జనవరి 3 (ప్రజా జ్యోతి):**తాడు బందు హనుమాన్ దేవాలయంలో శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 42 రోజులుగా భక్తిశ్రద్ధలతో కొనసాగిన అయ్యప్ప స్వాముల అల్పాహార సేవ శుక్రవారం 43వ రోజున (ఆఖరి రోజు) ఘనంగా ముగిసింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం భక్తులకు అల్పాహారం అందజేశారు. 43 రోజులపాటు నిరంతరంగా సాగిన ఈ సేవా కార్యక్రమం భక్తుల మన్ననలు పొందింది.ఈ సందర్భంగా ముకుల్ మాట్లాడుతూ, సేవే పరమ ధర్మం అనే భావనతో స్వచ్ఛంద సేవకులు ఇన్ని రోజుల పాటు అయ్యప్ప స్వాముల సేవలో పాల్గొనడం హృదయపూర్వకంగా అభినందనీయము అన్నారు.తన తండ్రి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించిన శ్రీగణేష్ ఫౌండేషన్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు.భవిష్యత్తులో



కూడా శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందుకు అందరి మద్దతు, సహకారం అవసరమని ముకుల్ పేర్కొన్నారు. భక్తులు, స్వచ్ఛంద సేవకుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రతి గ్రామంలో చెత్తాచెదారం లేకుండా క్లీన్ గా ఉండే విధంగా కృషి చేయాలి

**ప్రతి గ్రామంలో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలి**

**గ్రామాన్ని చూస్తే గ్రామ సర్పంచ్ చేసిన అభివృద్ధి గుర్తుకు రావాలి**

**మహేశ్వరం నూతన గ్రామ సర్పంచులను సన్మానించిన**



## మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి

**మహేశ్వరం, జనవరి 03,(ప్రజా జ్యోతి)**గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి సర్పంచ్ కృషి చేయాలని మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి అన్నారు. శనివారం నాడు మహేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో మహేశ్వరంలో ఇటీవల గెలిచిన నూతన సర్పంచులను మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి శాలువతో సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించారు. అందరి అధికారులతో సర్పంచ్ల పరిచయ కార్యక్రమం అనంతరం ఎంపీడీవో ఎంపీడీవో శైలజ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను చూస్తే సర్పంచులు చేసిన అభివృద్ధి గుర్తుకు రావాలని గ్రామాలలో మౌలిక వసతులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని సర్పంచ్లకు సూచించారు. గ్రామాలలో చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అవి చేయకపోతే పెద్ద సమస్యలుగా మారి ఇబ్బందులు తలెత్తుతాయని సమస్యకు డబ్బుతో చూడకుండా సమస్యలు పరిష్కారం చేసే విధంగా చూడాలని అలాగే గ్రామాలలో చెట్లు నాటించడం వాటర్ ఇలా అనేక చిన్న చిన్న సమస్యలపై దృష్టి పెట్టాలని ఎంపీడీవో సూచించారు. గ్రామ పంచాయతీ విధులు నిధులు ఇలా అనేక అంశాలపై కొత్త సర్పంచులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అదేవిధంగా ఉన్న గ్రామ కార్యదర్శులు వారికి సూచన సలహాలు ఇస్తారని ఎంపీడీవో శైలజ రెడ్డి తెలిపారు. ప్రతి గ్రామంలో చెత్తాచెదారం లేకుండా క్లీన్ గా ఉండే విధంగా చూడాలని అదేవిధంగా డ్రైనేజ్ సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని ఆదర్శవంతం గ్రామాలు తీర్చిదిద్దంగా ప్రతి సర్పంచ్ నిత్యం పనిచేయాల్సిన అవసరం ఉంటుందని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో మహేశ్వరం పిడిఓ శైలజ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో అప్పలనాయుడు, మహేశ్వరంలో ఉన్న అన్ని గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లుఅకన్ పల్లి గ్రామ సర్పంచ్ కత్రావత్ జ్యోతి నాయక్, ఉప సర్పంచ్ అయిల్లా కవిత, అమీర్పేట గ్రామ సర్పంచ్ పోతుల మల్లమ్మ ఉప సర్పంచ్ చేగురు చంద్రకళ ,దబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ ఉప సర్పంచ్ అల్వాల అర్చన గౌడ్

దిల్వార్ గూడ గ్రామ సర్పంచ్ సభావాత్ మంజుల ఉప సర్పంచ్ తలకాయల స్వామి ,దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ లిల్లీ మేరీ స్లివా రెడ్డి ఉప సర్పంచ్ గుత్తి సురేష్, గంగారం గ్రామ సర్పంచ్ మూలావత్ దేవేందర్ నాయక్ ఉప సర్పంచ్ అల్వాల మహేందర్,గట్టుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర శంకరయ్య ఉప సర్పంచ్ ఏనుగొండ అంజయ్య, గొల్లూరు గ్రామ సర్పంచ్ ధార నరసింహ, ఉప సర్పంచ్ ఎలుగని రమేష్,హబీల్లగూడ గ్రామ సర్పంచ్ ఆలూరి జగదీష్ కుమార్ ఉప సర్పంచ్ మంద రాజేందర్,కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఉప సర్పంచ్ పులిమామిడి జనార్దన్ గౌడ్, కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపాంగి ప్రవీణ్, ఉప సర్పంచ్ ఆవుల మల్లేష్,కొత్వాల్ చెరువు తండా జాటోత్ సుజాత ఉప సర్పంచ్ కేతావత్ రవి,మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఉప సర్పంచ్ జోరల రమేష్,మాణిక్యమ్మ గూడా గ్రామ సర్పంచ్ జెన్నాపల్లి పద్మ ఉప సర్పంచ్ దేవరంపల్లి దయాకర్ రెడ్డి,మాన్ సాన్ పల్లి గ్రామ సర్పంచ్ వట్టెల పుష్పమ్మ ఉప సర్పంచ్ మర్యాద రాఘవేందర్ మొహాబత్ నగర్ గ్రామ సర్పంచ్ వి రాజు నాయక్ ఉప సర్పంచ్ నల్లవోలు శ్రీనివాస్ రెడ్డి,నాగారం గ్రామ సర్పంచ్ బండారు లింగం ఉప సర్పంచ్,నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కాట్రావత్ బామిని ఉప సర్పంచ్ నందికొండ జగన్, నాగుల్ ధోని తండా గ్రామ సర్పంచ్ అంగోత్ అరుణ, ఉప సర్పంచ్ రామావత్ సురేఖ,నందు పల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ, ఉప సర్పంచ్ షేక్ షైక్ ఎజస్, పడమటి తండా గ్రామ సర్పంచ్ కాట్రావత్ వినోద్ ఉప సర్పంచ్ నేనావత్ రాజు, పెద్దమ్మ తండా గ్రామ సర్పంచ్ నేనావత్ రవి నాయక్ ఉప సర్పంచ్ పాత్లావత్ కిషన్,పెండ్యాల గ్రామ సర్పంచ్ జేత్వారం జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ మంత్రి అనసూయ పాండు, పోరండ్ల గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ ఎం పాండు, రామచంద్రగూడ గ్రామ సర్పంచ్ కాట్రావత్ దేవి,ఉప సర్పంచ్ ఆంగోత్ భాస్కర్

సిరిగిరి పురం గ్రామ సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి ఉప సర్పంచ్ తడకల నాగరాణి ,సుభాన్ పూర్ గ్రామ సర్పంచ్ మధరమోని మల్లేష్ ఉపసర్పంచ్ భాగ్యలక్ష్మి, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ తుమ్మేటి అండాలు ఉప సర్పంచ్ ఇళ్ల సంగారెడ్డి, చిన్న తుపా కుర్ధు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు ఉప సర్పంచ్ దేశాల రాజశేఖర్,ఉప్పు గడ్డ తండా గ్రామ సర్పంచ్ నేనావత్ రాజు నాయక్ ఉప సర్పంచ్ కేతావత్ మోహన్ మహేశ్వరం గ్రామ కార్యదర్శులు ఎన్ అశ్విని,రుషిక నేత, పుష్పలత, ధ్రువ, శ్రీనివాస్ నాయక్,నవీన్ కుమార్, శిరీష, కల్పన, జంగయ్య, శ్రీనివాస్, అలివేలు లక్ష్మి, చరిత, సుజాత, భాస్కర్, జావీద్, జంపాల మైత్రి, రామకృష్ణ, శ్రీనివాస్, సుజాత, జంగయ్య, దివాకర్, పరమేష్, కృష్ణయ్య, రాజు, సాయి జయదీప్, శివకుమార్, రాము, అలివేలు లక్ష్మి,దోమ లక్ష్మీదేవి, శ్రీనివాస్ ఎంపీడీఓ సిబ్బంది గ్రామ కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# గొర్ల కాపర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

## - వెల్జాల్ సర్పంచి వానరాసి రాములమ్మ

**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):**తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గొర్రెలు,మేకలకు పశుసంవర్ధక శాఖ వైద్యులు డా. ఉమాకాంత్ ఆధ్వర్యం లో చేపట్టిన నట్టల నివారణ మందుల పంపిణీని వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ ప్రారంభించారు.యాదవ సంఘం సభ్యులు,పశు వైద్యులు కాంపౌండర్ పర్వీన్ బేగంతో కలిసి గొర్రెలకు నట్టల నివారణ మందులను సర్పంచ్ వానరాసి రాములమ్మ వేశారు.వెల్జాల్ లో 14మందలలో 1976 గోర్లు ఉన్నాయని,వెల్జాల్ ఉప పశు వైద్యశాల పరిధిలో 12000 వేల జీవాలు ఉన్నాయని సర్పంచి తెలిపారు.క ులవృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న గొర్రెల కాపరులను ఆదుకోవాలని సర్పంచ్ రాములమ్మ ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం కాపారులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వానరాసి వెంకటేష్,ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి,విజయ్ కుమార్,జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్స్ సభ్యుడు ముజ్జుబుర్ రెహమాన్,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు ఏ. నరేందర్ గౌడ్,వార్డు సభ్యులు వి. శేఖర్ యాదవ్,జి. శ్రీరామ్ యాదవ్,ఎండి సుభాన్,డి. శ్రీశైలం



డి.గణేష్,మస్కా వెంకటయ్య,బుచ్చయ్య,పీ. రాజు,పెంటయ్యగౌడ్,ఎండీ గౌస్,కృష్ణ యాదవ్,మల్లేష్ యాదవ్,తిరుపతి యాదవ్,చంద్రయ్య యాదవ్, చంద్రశేఖర్,శ్రీను యాదవ్,ప్రశాంత్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ ను సన్మానించిన గడ్డం రమేష్



**శామీర్ పేట్, జనవరి 03,(ప్రజాజ్యోతి)**మూడుచింతలపల్లి మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మహ్మద్ గులాం ఇద్రిస్ ను శనివారం పొన్నాల గ్రామ మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్ మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, శాలువతో సన్మానించారు. ఈ సందర్బ ంగా గడ్డం రమేష్ మాట్లాడుతూ మండలంలోని సమస్యలు త్వరితగతిన పరిష్కరించే విదంగా చూడాలని కోరారు.సామాన్యులకు అందుబాటులో ఉంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశించిన ప్రజా పాలన సజావుగా సాగేట్లు చూడాలని కోరారు.

## జింక మృతిపై ఫారెస్ట్ అధికారులకు సమాచారం



**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):**తలకొండపల్లి మండల పరిధిలోని బోయిన గుట్ట తండా పరిధిలో వంకర రాయి వద్ద జింక మృతి చెందింది.ఈ విషయం స్థానిక 12వ వార్డు సభ్యుడు అంజి నాయక్ ఫారెస్ట్ ఆఫీసర్ మహమ్మద్ ఆలా హుస్సేన్,సెక్షన్ ఆఫీసర్లకు సమాచారం అందించారు.వెంటనే ఫారెస్ట్ అధికారులు స్పందించారు.

## కాప్రా సర్కిల్ లో అక్రమ భవన నిర్మాణం కూల్చివేత..

**- సర్వేనెంబర్ 395 నాలా అనుకోని ఉన్న భవనం కూల్చివేత..**





**కాప్రా, జనవరి 3 (ప్రజాజ్యోతి)** కాప్రా సర్కిల్ జిహెచ్ఎంసి పరిధిలోని దమ్మాయిగూడ రోడ్డులో మహాగణపతి ఆలయం ఎదురుగా సర్వేనెంబర్ 395 రాజరాజేశ్వరి కాలనీలో జరుగుతున్న నిర్మాణం, బఫర్ జోన్ లో నిర్మిస్తున్నారని స్థానికుల నుండి మున్సిపల్ శాఖకు ఫిర్యాదులు అందాయి. నిర్మాణ ప్రారంభ దశలో గుంతలు తియ్యక ముందే కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నాలాకు కొంత భాగం ఆనుకొని ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చిన క్రమంలో నిర్మాణాన్ని ఆపమని ఆదేశించారు. ఆశ్చర్యం ఏమిటంటే జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో జి ప్లస్ నాలుగు అంతస్తుల భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్నట్లు యజమాని తెలిపారు. యధావిధిగా యజమాని నిర్మాణం కొనసాగిస్తున్న క్రమంలో స్థానికుల ఫిర్యాదుల మేరకు జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయం, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఏసిపి, టిపిఎస్ తుల్జా సింగ్ ఆదేశాల మేరకే చైన్ మెన్ రమేష్, న్యాక్ ఇంజనీర్ ధర్మ తేజ, ఎన్ ఫోర్స్ మెంట్ టీం శనివారం అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసినట్లు తెలిపారు.

# టీఎస్ యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## పెండింగ్లో ఉన్న డిఏలను తక్షణమే విడుదల చేయాలి

- మండల అధ్యక్షులు పి. అంజయ్య



**యాచారం, జనవరి 3 (ప్రజాజ్యోతి):** గనుగల్ మోడల్ స్కూల్లో టీఎస్ యుటఎఫ్ మండల శాఖ యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. మండల అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డిఏలను తక్షణమే విడుదల చేసి 2023 జూలై నుండి నూతన పిఆర్సి అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆరోగ్య కార్డులను పూర్తిస్థాయిలో అమలుపరచాలని డిమాండ్ చేశారు. సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆమె ఆశయాలను భావితరాలకు అందించాలని చెప్పారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏదుల ధనరాజ్, జిల్లా కార్యదర్శి మల్లేష్, ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్ టి యాదయ్య, కోశాధికారి సంజయ్ తదితరులు ఉన్నారు.

# కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలు..




**కుషాయిగూడ, జనవరి 3 (ప్రజాజ్యోతి)** కుషాయిగూడ, నేరేడ్మెట్ పోలీసుల ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం సైనిక్పురి ఎక్స్ రోడ్ వద్ద విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 25 మంది పోలీసులు పాల్గొన్నారు. పోలీసులు వాహనదారుల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించగా, సరైన పత్రాలు లేని 15 వాహనాలను గుర్తించారు. నిబంధనలు పాటించని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు.

# ఉజ్జయిని మహకాళి దేవస్థానంలో చండీహెూమం ఘనంగా నిర్వహణ



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 3 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ లోని ప్రసిద్ధ శ్రీ ఉజ్జయిని మహకాళి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా శనివారం చండీ హెూమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ చండీ హెూమం కార్యక్రమంలో ఆలయ ఈవో జి. మనోహర రెడ్డి దంపతులు, ఫౌండర్ ఫ్యామిలీ సభ్యుడు కామేశ్వర్తో పాటు మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య హెూమం వైభవంగా కొనసాగింది. సుమారు 250 మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు, హెూమ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మా ట్లాడుతూ, చండీహెూమం ద్వారా భక్తులందరికీ శుభం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందజేత







**తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గుట్టపై స్వయంభువుగా వెలసిన లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఇ నెల 9,10,11తేదిలలో నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల గుట్టపై స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ మరియు కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షుడు పడకల్ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డిలు హాజరు కావాలని వెల్జాల్ వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి గ్రామస్థులతో కలిసి శనివారం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ.అంజయ్యగౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బి.నర్సింలు, ఎం.ఏ.అజీజ్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి ఆరిఫ్ నాయకులు ఎల్.మల్లేష్, వద్దే రాజు, పులిజాల విష్ణు, ఏ.కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 3 (ప్రజా జ్యోతి):** దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా విద్యా ఉద్యమానికి పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని సికింద్రాబాద్లోని బన్సీలాల్పేట ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు .సనత్నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలిమ ఆదేశాల మేరకు కవాడిగూడ, మోండా మార్కెట్, రాంగోపాల్పేట ప్రాంతాల్లోని పలు పాఠశాలలను సందర్శించి, అక్కడి ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయురాళ్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మహిళా విద్యకు వారు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అలాగే విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేసి, చదువు ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని సావిత్రిబాయి పూలే చూపిన మార్గాన్ని అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. మహిళలకు విద్య అందించడంలో సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సావిత్రిబాయి పూలే ఆశయాలను విద్యార్థుల్లో నాటాలనే లక్ష్యంతో వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# తలసాని శ్రీనివాస్ యాదవ్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సికింద్రాబాద్ /బోయిన పల్లి, జనవరి 3 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సనత్నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ను శనివారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా నియమితులైన సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తలసాని శ్రీనివాస్ యాదవ్కు అప్పగించిన బాధ్యతలు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత దోహదపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. శాసనసభలో ఆయన పాత్ర మరింత ప్రభావవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాఘీర్ నాగభూషణం, మహమ్మద్ అబ్బాస్తో పాటు బీఆర్ఎస్ సీనియర్ లీడర్, బన్సీలాల్పేట డివిజన్కు చెందిన బన్సిలాల్పేట నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అనగారిన వర్గాల ఆశా కిరణం శ్రీమతి సావిత్రిబాయి పూలే





**షాబాద్ జనవరి 3(ప్రజా జ్యోతి)** ప్రాథమిక పాఠశాల మన్మర్రి లో ఈరోజు శ్రీమతి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

అణగారిన జీవితాల్లో అక్షర దారి..
పొద్దై పొడిచెను చదువుల జెండగ మారి..
ఈ దేశపు మొదటి పంతులమ్మగ జేరి..
మన జీవితాల్లో నింపిందో వెలుగుల దారి..
మరువొద్దుర సమాజమా మహనీయులను..
మరువొద్దుర సమాజమా మహనీయులను..
పూలే సావిత్రిబాయి త్యాగాలను.

అంటూ క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే గారి సేవలను గుర్తు చేసుకుంటూ,విద్యార్థుల పాటలు,ఉపాధ్యాయుల మాటలు,గ్రామస్తుల చప్పట్లతో ఘనంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి,పుష్పాంజాలి ఘటిస్తూ ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలకు మొదటిసారిగా విచ్చేసిన నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్,గ్రామ సర్పంచ్ లాలాపేట బందెయ్య,ఉపసర్పంచ్ శంకరయ్య,సెక్రెటరీ శివకుమార్,శ్రీధర్ రెడ్డి,మరియు ఆంజనేయులు మాట్లాడుతూ... భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు,గొప్ప సంఘసంస్కర్త,రచయిత్రి, స్ఫూర్తి ప్రదాత,శ్రీమతి సావిత్రి బాయి పూలే అని, ఆమెకు 9 సంవత్సరాల చిన్న వయసులో 14 సంవత్సరాల జ్యోతిరావు పూలేతో బాల్య వివాహం జరిగిందని,భర్త ప్రోత్సహంతో అక్షరాలు నేర్చుకొని,అంధకారంలో జీవిస్తున్న తోటి మహిళలకు,బాలికలకు అక్షర జ్ఞానం అందించిన భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని తెలపడం జరిగింది. సుమారుగా 200 సంవత్సరాల క్రితం భారత సమాజంలో పేరుకపోయినా అసమానత్వం, అంటరానితన నిర్మూలన,బాల్య వివాహాలు రద్దు,కుల,మత,లింగ,వర్ణ వివక్షతకు వ్యతిరేక పోరాటం చేసి,మహిళా సాధికారత కోసం ఆమె అలుపెరుగని పోరాటం చేశారని తెలపడం జరిగింది.భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో పూణేలోని బీడే వాడలో బాలికల కోసం దేశంలో మొదటి పాఠశాలను ప్రారంభించారని,ఆమె పాఠశాలకు వెళ్లేటప్పుడు కొంతమంది అగ్రవర్ణాల వారు ఆమెపై బురద,పేడ విసిరేవారనీ,అయినా సరే ఆమె వెనకడుగు వేయకుండా సంచిలో మరో చీరను తీసుకెళ్లి పాఠశాలకు వెళ్లాక మార్చుకొని పిల్లలకు పాఠాలు బోధించేవారని,సమాజం ఎన్ని అడ్డంకులను సృష్టించిన ధైర్యంతో వాటిని అధిగమించి మహిళా చైతన్యం కోసం నడుంబించిన వీరనారీమని అని సావిత్రిబాయి పూలే సాహసాన్ని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మర్పల్లి అశోక్,గ్రామ సర్పంచ్ లాలాపేట బందేయ్య,ఉప సర్పంచ్ బేగరి శంకరయ్య,గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ కుమార్,బిజెపి జిల్లా అధ్యక్షులు కందూరి శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు,వార్డు సభ్యులు,గుడిసె నరేష్, ఎర్రవల్లి బాలమణి, గడ్డమీది రాములు, రంగపురం కవిత వెంకటేష్, కావాలి శ్రీశైలం,దండు నరసింహులు,బేగరి స్వప్న జంగయ్య,గ్రామ యువకులు గౌండ్ల సురేష్, రవి,మహిళా సంఘాల సభ్యులు గీత,అనిత, ఏ ఏ పీ సి చైర్మన్ బాలమణి,ఉపాధ్యాయులు వెంకటమ్మ,శ్రీల త,చం ద్రకళ, శ్యామ లమ్మ,మల్లమ్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# జన్నాయి గూడ గ్రామాన్ని మంఖల్ లో కాకుండా తుక్కుగూడ లో కలపాలి

**- శంషాబాద్ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన**

**- జెన్నాయి గూడ గ్రామస్తులు గోదాసు నరసింహ పిట్టల రవి**




**మహేశ్వరం, జనవరి 03,(ప్రజా జ్యోతి)**జన్నాయి గూడ గ్రామాన్ని మంఖల్ లో కాకుండా తుక్కుగూడ డివిజన్ లో కలపాలని జెన్నాయి గూడ గ్రామస్తులు గోదాసు నరసింహ,పిట్టల రవి శంషాబాద్ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశా రు.తుక్కుగూడ మున్సిపాలిటీలో ఉన్న జన్నాయిగూడ గ్రామాన్ని మంఖల్ గ్రామంలో విలీ నం చేయడం వ్యతిరేకిస్తూ రావిరాల గ్రామంలోని విలీనం చేయాలని అధికారులను కోరారు.పూర్వం నుండి జన్నాయిగూడ వాస్తవ్యులము మేము గ్రామం ఏర్పడినప్పటి నుండి రావిరాలతో అనుసంధానం అయి ఉన్నాము మాకు అన్ని అనుబంధాలు రావిరాల తోటే ఉన్నాయి మాకు ప్రత్యేక రెవెన్యూ కూడా లేదు మాకు అన్ని సౌకర్యాలు రావిరాలతో అనుసందమై ఉన్నాయి కావున దయచేసి మా రెండు గ్రామాలను విడదీసి మమ్మల్ని దూరం చెయ్యొద్దు కావున జన్నాయిగూడను రావిరాలతో 66వ డివిజన్లో విలీనం చేస్తూ రావిరాల గ్రామాన్ని సర్కిల్ ఆఫీసుగా చేయాలని కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో జన్నాయి గూడ గ్రామస్తులు గోదాసు నరసింహ, పిట్టల రవి,గోదాసు జంగయ్య,పిట్టల శ్రీశైలం,గోదాసు ఇబ్రహీం,పిట్టల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**- కోడంగల్‌లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 03(ప్రజా జ్యోతి:** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, స్పష్టం చేశారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత కోడంగల్ ప్రధాన చౌరస్తాలో భారీ మానవహారంగా ఏర్పడి ప్లకార్డుల ద్వారా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సభలో ఎస్పీ మాట్లాడుతూ, నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అతివేగం, క్షణకాల అజాగ్రత్త అనేక కుటుంబాలను అనాథలుగా మారుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత బైక్ రేసింగ్‌లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, హెల్మెట్ కేవలం చలాన్ల కోసం కాకుండా ప్రాణరక్షణ కోసం అని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించ రాదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు శిక్షల కోసం కాకుండా ప్రజల భద్రత కోసమే రూపొందించబడ్డాయని, వేగాన్ని నియంత్రించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్య త అని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం ఒక నెల రోజుల కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి రోజు ప్రతి ప్రయాణంలో పాటించాల్సిన జీవన విధానమని ఎస్పీ తెలిపారు. ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల గుర్తింపు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వంటి చర్యలను పోలీస్ శాఖ నిరంతరం చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, ఏఎంవీఐ లక్ష్మి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి ఏఎంవీఐ వేరేంద్ర నాయక్, కోడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణతో పాటు లారీ, ఆటో యూనియన్ సభ్యులు, కళాశాలలు, పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రీబాయి పూలే జయంతి..

**- మహిళా ఉపాధ్యాయులకు సన్మానం..**




**కాప్రా, జనవరి 3 (ప్రజాజ్యోతి)** కాప్రా టౌన్ లోని హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా విద్యాభివృద్ధికి సావిత్రీబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె చూపిన మార్గంలో నేటి ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. మహిళా ఉపాధ్యాయులు విద్యతో పాటు విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసి ంచారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు, రాఘవేందర్ గౌడ్, వేణుమా ధవ్, విద్యార్థులు పాల్గొని సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు మంజుల , రమ, సాయి లక్ష్మీ వారిని శాలువాలతో సత్కరించారు

## రెవెన్యూ లో ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కరించకుండా పేద ప్రజల్ని ఇబ్బంది పెడుతున్న యాలాల తహసీల్దార్,వెంకట స్వామి,సీనియర్ అసిస్టెంట్ గారిని వెంటనే సస్పెండ్ చేయాలి.కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**యాలాల్ జనవరి 3 ప్రజా జ్యోతి** యాలాల మండల కేంద్రంలో కెవిపిఎస్( కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) ఆధ్వర్యంలో పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ.యాలాల మండలం తాహసిల్దార్ కార్యాలయంలో రైతులు,పేద ప్రజల యొక్క పెండింగ్ సమస్యలు,ఇతర సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ల విషయంలో కూడ నిర్లక్ష్యం వహిస్తూ,పనులు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు.ముఖ్యంగా యాలాల మండలం తాసిల్దార్ వెంకటస్వామి గారు,సీనియర్ అసిస్టెంట్ గార్లు భూభారతి,రెవెన్యూ పెండింగ్ సమస్యలు ,మండలంలోని ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక పర్మిషన్ ఇవ్వకుండా పేద ప్రజల్ని రైతులని తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని చెప్తున్నప్ప టికీ,లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని అన్నారు.ఇట్టి విషయంలో తాండూరు గౌరవశాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి గారు స్పందించి తాసిల్దార్ కార్యాలయం లో ఉన్నటువంటి పెండిం గ్ సమస్యలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం .యాలాల తాహసిల్దార్ వెంకటస్వామి వల్ల మండలంలోని రైతులు పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే యాలాల తాహసిల్దార్ వెంకటస్వామి,సీనియర్ అసిస్టెంట్ గార్లను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో యాలాల తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.

## అణగారిన వర్గాల జ్ఞానజ్యోతి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే



**బంట్వారం,జనవరి 3 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు యువకులు బస్టాండ్ ఆవరణలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె సేవలను గుర్తు చేసుకుని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ,,,1848 జనవరి 1న పూణేలో బాలికల కోసం తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన దీరశాలి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ప్రభాకర్, సిద్ధి రాములు, లక్ష్మయ్య, రమేష్, మోషప్ప, వార్డు మెంబర్ దొరేటి సుధాకర్, యువకులు బల్వంత్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**పరిగి, జనవరి 3 (ప్రజాజ్యోతి):** భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పరిగి మండలంలోని ఎంపిపిఎస్ సుల్తాన్పూర్ తండా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మహమ్మద్ యూసుఫ్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఉపాధ్యాయులు మంచనపల్లి శ్రీనివాస్ (పిఆర్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత) మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్ర రాష్ట్రం సతారా జిల్లా నాయగావ్ గ్రామంలో మాలి కులానికి చెందిన లక్ష్మీబాయి %-% ఖండోజీ నెవ్ దంపతులకు జన్మించారని తెలిపారు. ఆ కాలంలో అగ్రవర్ణాల బాలురకే విద్య అందుబాటులో ఉండేదని, మహిళలకు చదువు అనేది అసాధ్యమైన పరిస్థితుల్లో మహాత్మా జ్యోతిరావు పూలే సహకారంతో సావిత్రిబాయి విద్యను అభ్యసించి భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచారని గుర్తు చేశారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా చదువుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.

# ఘనంగా బషీరాబాద్ మండలంలో సావిత్రిబాయి పూలే జయంతి



**బషీరాబాద్ జనవరి 03 ప్రజాజ్యోతి** భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని బషీరాబాద్ మండలంలో జడ్.పి.హెచ్.ఎస్ జీవన్గి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. మండలంలో పలు పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగన్ గ్రామంలో జన్మించారని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో సావిత్రిబాయి విద్యాన అభ్యసించి భారతదేశంలో తొలిమాయిల ఉపాధ్యాయులుగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జీవన్గి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నేను అండగా ఉంటా భరోసా ఇచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజేందర్‌రెడ్డి



**యలాల్ జనవరి 3 ప్రజా జ్యోతి** మన యాలాల గ్రామానికి చెందిన గొల్ల రాజు కూతురు శ్రావ్య కొంతకాలంగా కంటి వ్యాధితో బాధపడుతుంది పాప కి శస్త్ర చికిత్స అవసరం ఉండగా వారి తల్లిదండ్రులు సహాయం నిమిత్తం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి సంప్రదించగా పాప యొక్క వైద్య పరిస్థితిని గమనించి ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ లో మాట్లాడి పాపకు తగు శస్త్ర చికిత్సకు సంబంధించినటువంటి ఏర్పాట్లు చేసి వైద్యసహాయాన్ని అందించారు ఇప్పుడు పాప పరిస్థితి మెరుగు పడింది మానవతా దృక్పథంతో ఎటువంటి స్వార్థం లేకుండా వైద్య సహాయానికి స్పందించినటువంటి రాజేందర్ రెడ్డి కి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా నిస్వార్థంతో పనిచేసే యువ నాయకులు అని సర్పంచ్ మరియు గ్రామస్తులు వారి సేవాభావాన్ని కొనియాడారు

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ లక్ష్యం మేరకు పూర్తి చేస్తాం

### - జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 03(ప్రజా జ్యోతి):** ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేస్తామని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి తెలిపారు. శనివారం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై,లక్ష్యం మేరకు మ్యాపింగ్ పూర్తి చేసే విధంగా జిల్లా కలెక్టర్ లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నిక అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు విధివిధానాలను సూచించారు. రాబోవు12 రోజుల్లోగా నిర్దేశించిన లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు 30 వేల నుండి 40 వేలు, సహాయ ఎన్నికల అధికారులు 3 వేల నుండి 4 వేలు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు 300 నుండి 400 లు, బిఎల్ఓ లు 30 నుండి 40 వరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టాలని ఆయన తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి మ్యాపింగ్ చేసే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో రోజువారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు 16264 ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 52.65 శాతం మ్యాపింగ్ చేపట్టడం జరిగిందని, నిర్దేశించిన సమయం లోగా 75 శాతం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టి పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. వివిధ ఎన్నికల బాధ్యతల్లో ఉన్న అధికారులకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి మంగి లాల్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మోత్కూర్ లో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



**దోమ జనవరి 03 ( ప్రజా జ్యోతి ) :** భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను మోత్కూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర నూతన సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు జి గోపాల్,ఎర్ర సారంగి, జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ లు మాట్లాడుతూ... సావిత్రి భాయి పూలే ఒక గొప్ప సంఘసంస్కర్త అని, దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని,ఆమె స్త్రీలు విద్యనభ్యసించడం కోసం ఎంతో కృషి చేశారని, ఆనాటి మూఢనమ్మకాలను రూపుమాపడానికి ఎంతో పోరాటం చేసిన గొప్ప మహనీయురాలని కొనియాడారు.అదేవిధంగా నేటి సమాజం ఆమె ఆశయాలకు అనుగుణంగా స్త్రీలను చదివించి దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మోత్కూర్ గ్రామ అంగన్వాడీ టీచర్లు మైబమ్మ, సువర్ణ లను శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.ఆనంద్ కుమార్,వార్డు సభ్యులు ఎస్.చెన్నయ్య,ఎస్.మల్లేశం,జీడి లింగయ్య,బైండ్ల రమేష్,లింగంపల్లి చెన్నయ్య, సర్దార్, సుధాకర్ రెడ్డి,జనార్ధన్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది,ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు,మాజీ పిఏసిఎస్ డైరెక్టర్లు మేడిశెట్టి మల్లేశం,బ్యాగరి శ్రీనివాస్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,రాఘవేందర్,షబ్బీర్,రాంచెంద్రయ్య గౌడ్,నండి కృష్ణయ్య,గట్టు శంకర్ మరియు తిరుమలయ్య, గట్టు అంజిలయ్య,బైండ్ల చెంద్రయ్య మరియు రిపోర్టర్ లు కె మహెందర్ జీ.విజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**కులకచర్ల, జనవరి 03 ప్రజాజ్యోతి** భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలకు, గ్రామ సర్పంచ్ వారి నూతన పలకవర్గ సభ్యులు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. పుట్టపహాడ్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగన్ గ్రామంలో జన్మించారని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో సావిత్రిబాయి విద్యాన అభ్యసించి భారతదేశంలో తొలిమాయిల ఉపాధ్యాయులుగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర బహదూర్,గ్రామ సర్పంచ్ బోయిని పెద్ద అంజలయ్య, ఉప సర్పంచ్ లాల్ బహదూర్ శాస్త్రి, వార్డు మెంబర్లు జె విష్ణువర్ధన్, బి బిక్షపతి, పాఠశాల కమిటీ మెంబర్ బోయిని కేశవులు, మిద్దె శ్రీకాంత్, మంగలి రాము,ఉపాధ్యాయులు, పాధ్యాయురాలలు,విద్యార్థులు విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.







# సాయివిద్యనికేతన్ స్కూల్లో సావిత్రీ బాయిపూలే జయంతి.

- మహిళా ఉపాధ్యాయులకు సన్మానం.
- చదువు ప్రతి ఒక్కరికి అవసరం.
- ప్రతి మహిళా ఉన్నత శిఖరాలను అందుకోవాలి.
- ఉపాధ్యాయుడు సిద్ధు.





**కోటపల్లి,జనవరి3(ప్రజా జ్యోతి):** మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయినటువంటి సావిత్రి బాయి పూలే జయతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోటపల్లి మండల కేంద్రంల ోని సాయివిద్యనికేతన్ పాఠశాలలో సావిత్రిబాయిపులే చిత్రపటానికి పూల మాలలు సమర్పించి నివాళర్పించారు, అదేవిధంగా మహిళా ఉపాధ్యా యులను శాలువ పూలమాలతో సత్కరించి సన్మానించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఉపాధ ్యాయ ుడు సిద్ధూ మాట్లాడుతూ సావిత్రి బాయిపులే భారతదే శపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అనాటి నుండి నేటి వరకు సైతం మహిళలకు చదువుకుంటున్నారంటే ఈమె యొక్క కృషి ఎంతో ఉంది అనాడు ఎన్నో అవమానాలు ఎదుర్కొని కూడా మహిళలకు బడుగు బలహీన వర్గాల వారికి విద్యను అందించడానికి చేసిన సేవకు ఏమిచ్చినా తీర్చుకోలేని రుణమణి ఈనాడు చదువుకుంటున్న మహిళాలోకానికి సావిత్రిబాయిపులే జీవితం ఎన్నో ఒడిదుగులను నేర్పి జీవితంలో ఎలా ఎదగాలనే విషయాలను నేర్పింది కావున నిరంతరం ఇలాంటి మహానుబావులను స్మరించుకుని జీవితంలో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సిద్ధు మాట్లాడారు.

# కొత్లాపూర్ పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

-ఆదర్శ మూర్తి సావిత్రిబాయి పూలే

-పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్







**తాండూరు జనవరి 3 ప్రజా జ్యోతి:-** బాలికల విద్యాకోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయురాలు (తొలి మహిళ ఉపాధ్యాయురాలు )సావిత్రి బాయి పూలే ఆదర్శనీయులని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్ గుర్తు చేశారు. శనివారం రోజు తాండూరు మండలంలోని కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పండగల జరుపుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రేణుక ల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల చదువు కోసం ఎన్నో అవమానాలను భరించిన మహోన్నతమైన శక్తి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. నేటి తరం మహిళా ఉపాధ్యాయులు ఆమెను ఆదర్శనీయంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో మహిళా ఉపాధ్యాయులు శారద, శ్వేత, వజ్రమాల, అంగన్వాడీ టీచర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌సీ, డీఏఈ రిటైర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభోత్సవం..

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ,ఎంపీ ఈటల రాజేందర్..




**కాప్రా, జనవరి 3 (ప్రజాజ్యోతి)**దేశ సేవలో కీలక పాత్ర పోషించి పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సంక్షేమం కోసం ఇలాంటి సంఘాలు ఏర్పడటం అభినందనీయమని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల అనుభవం సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంఎల్‌సీ జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం. నాగేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆర్. చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్‌గా కె.పీ. సావంత్, జనరల్ సెక్రటరీగా ఎం.బి. సంపత్ కుమార్ వ్యవహరిస్తున్నారు. అడ్వైజర్స్ కమిటీలో డా. ఎస్. గోవర్ధన్ రావు, డా. విజయ్ రావు, ఆర్.బి. యాదవ్, మురుగయ్య, నరసింహ చారి, లక్ష్మణ రావు, బాలాజీ రావు సభ్యులుగా తదితరులు పాల్గొన్నారు.




# పరిగిలో రోడ్డు భద్రతా అవగాహన డ్రైవ్

- ఆటో యూనియన్లకు ట్రాఫిక్ నియమాలపై సూచనలు



**పరిగి, జనవరి 03 (ప్రజాజ్యోతి):**పరిగి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా శనివారం పరిగి సిఐ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ బి.మోహ న కృష్ణ, పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తో కలిసి విస్తృత స్థాయిలో రోడ్డు భద్రతా అవగాహన డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని ఆటో యూనియన్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాల్సిన ట్రాఫిక్ నిబంధనలు, సరైన పార్కింగ్ పాయింట్లు, యూనిఫాం ధరించడం, ట్రాఫిక్ ఉల్లంఘనలపై తీసుకునే చర్యలు వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం కోర్టు ఎక్స్ రోడ్ నుండి కొడంగల్ ఎక్స్ రోడ్ వరకు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి, జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు ఆటంకంగా మారిన అక్రమ అడ్డంకులను తొలగించారు. పట్టణంలో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తూ, పరిగి పట్టణాన్ని ప్రమాద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు.

# సావిత్రిబాయి పూలే సేవలు చిరాస్మరణీయం

శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ప్రిన్సిపల్ వెంకట్ ధర్మచక్ర



**బంట్వారం,జనవరి 3 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్ ధర్మచక్ర మాట్లాడుతూ,,, సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలనీ, పీడిత ప్రజలతోపాటు మహిళల విద్యాభివృద్ధికి అంకితమైన తొలి తరం మహిళ ఉద్యమకారుని సావిత్రిబాయి పూలే మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చరస్మరణీయమని ఆమె ఆశయాలను నేటి తరం విద్యార్థినిలు ఆచరించాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు.



**ధారూర్ జనవరి 03( ప్రజా జ్యోతి )**సావిత్రి బాయి పూలే 196వ జయంతి వేడుకలు మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాండురంగా రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే సమాజోద్ధరణకై చేసిన పోరాట పటిమను గుర్తుచేశారు. ఉపాధ్యాయులు మొరంగపల్లి అశోక్ మాట్లాడుతూ...సావిత్రి బాయి పూలే లాంటి మహానీయుల చరిత్రను విద్యార్థులు చదవాలని వారి అడుగు జాడల్లో నడవాలని తెలిపారు. చరిత్ర చదవని వారు చరిత్ర సృష్టించలేరని కొనియాడారు. ఉపాధ్యాయులు సరిత మాట్లాడుతూ...సావిత్రి బాయి పూలే బాల్యం,తను ఎదుర్కొన్న సమస్యలను, సాధించిన విజయాలను తెలియపరిచారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ యాదమ్మ, ఉపాధ్యాయ బృందం హాదమ్మ,అరుణ,శాంతమ్మ, అరుణ మరియు అంగన్వాడీ టీచర్ జగదీశ్వరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శాలువ పూలదండలతో సన్మానించారు.

# మిల్లెట్ ఆధారిత పోషకాహార కార్యక్రమాల ప్రోత్సాహానికి భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ )తో అవగాహన ఒప్పందం ) కుదుర్చుకున్న హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్





**హైదరాబాద్, జనవరి 03, 2026 :**పోషకాల భద్రతను బలోపేతం చేయడం, స్థిరమైన ఆహార వ్యవస్థలను ప్రోత్సహించడమే లక్ష్యంగా హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ మరియ భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ మధ్య అవగాహన ఒప్పందం ( కుదిరింది. ఈ సహకారం ద్వారా పరిజ్ఞానం బదిలీ, వంటకాల అభివృద్ధి, శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా చిరుధాన్యాల (మిల్లెట్స్) ఆధారిత ఆహార కార్యక్రమాలను విస్తృతంగా ప్రోత్సహించనున్నారు.పెద్ద ఎత్తున ఆహార సేవలు, సంక్షేమ కార్యక్రమాల్లో హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కు ఉన్న విశేష అనుభవం, చిరుధాన్యాల పరిశోధన, పోషకాహారం, విలువ జోడింపులో కు ఉన్న నైపుణ్యం కలిసివచ్చి ఆరోగ్యకరమైన, స్థిరమైన ఆహార అలవాట్లకు మార్గం సుగమం చేయనుంది. ప్రస్తుతం తెలంగాణలో 'ఇందిరమ్మ కాంటీన్లు', 'భోజనామృత', ఆంధ్రప్రదేశ్‌లో 'అన్న కాంటీన్లు' వంటి రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రజా భోజన పథకాల అమలులో భాగస్వామిగా ఉంది. ఈ కార్యక్రమాల ద్వారా ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల మందికి భోజనం అందిస్తోంది.

సంతకాల కార్యక్రమం ముఖ్యాంశాలు సహకార లక్ష్యాలు :

ఈ అవగాహన ఒప్పందం సంతకాల కార్యక్రమం హైదరాబాద్, కోకాపేట్‌లోని హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ( ) ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షులు మరియు అక్షయపాత్ర ఫౌండేషన్ (తెలంగాణ %ఁ% ఆంధ్రప్రదేశ్) ప్రాంతీయ అధ్యక్షులు శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ, ఎం.టెక్ మద్రాస్) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. (శ్రీమతి) సి. తారా సత్యవతి గారు, డైరెక్టర్, ఐసీఏఆర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ హైదరాబాద్ గారు హాజరు కావడం విశేషంగా నిలిచింది. అలాగే సీఈఓ శ్రీమాన్ కౌంతేయ దాస ప్రభూజీతో పాటు అధికార ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముఖ్యాంశాలు సహకార రంగాలు :

ఈ అవగాహన ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు క్రింది అంశాలతో కలిసి పనిచేయనున్నాయి :

పెద్ద ఎత్తున వంటశాలలకు అనుకూలమైన చిరుధాన్యాల ఆధారిత వంటకాల అభివృద్ధి, వాటి ప్రమాణీకరణ

చిరుధాన్యాల ప్రాసెసింగ్, పోషక విలువలు, విలువ జోడింపు అంశాలపై పరిజ్ఞానం బదిలీ

వంటశాల సిబ్బంది మరియు లబ్ధిదారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు

పోషకాహారపరంగా సమృద్ధిగా, వాతావరణ మార్పులకు అనుకూలంగా, స్థిరమైన ఆహారంగా చిరుధాన్యాల ప్రోత్సాహం

సారథ్యం :

ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ మాట్లాడుతూ "చిరుధాన్యాల ఆధారిత పోషకాహారాన్ని ప్రోత్సహించడంలో తో కలిసి పనిచేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. చిరుధాన్యాలు భారతీయ సంప్రదాయ ఆహార సంస్కృతిలో కీలక భాగమే కాకుండా, ఆరోగ్యం, స్థిరత్వం, ఆహార భద్రత వంటి నేటి సవాళ్లను ఎదుర్కోవడానికి అత్యంత అవసరం. ఈ సహకారం ద్వారా మా ఆహార కార్యక్రమాల్లో చిరుధాన్యాలను వినూత్నంగా సమ్మిళితం చేసి సమాజానికి మరింత మేలు చేకూర్చగలమని విశ్వసిస్తున్నాము" అని తెలిపారు.డా. (శ్రీమతి) సి. తారా సత్యవతి గారు, డైరెక్టర్, ఐసీఏఆర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ఐఐఎంఆర్ , హైదరాబాద్ మాట్లాడుతూ హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ తో సహకారం మిల్లెట్ పరిశోధనను విస్తృత స్థాయి సామాజిక ప్రయోజనాలుగా మార్చే దిశగా సమయోచితమైన, అర్థవంతమైన అడుగుగా నిలుస్తుందని డా. (శ్రీమతి) సి. తారా సత్యవతి గారు పేర్కొన్నారు. మిల్లెట్ ఆధారిత సాంకేతికతలు, పోషకాహార పరిశోధన, విలువ జోడించిన ఉత్పత్తుల అభివృద్ధిలో ఐసీఏఆర్ ఐఐఎంఆర్ ముందంజలో ఉందని ఆమె తెలిపారు. ఈ భాగస్వామ్యం ప్రజా ఆహార సరఫరా, సంక్షేమ కార్యక్రమాల ద్వారా మిల్లెట్లను ప్రజాదరణ పొందే ఆహారంగా తీర్చిదిద్దడం కోసం సమర్థ వేదికగా పనిచేస్తుందన్నారు.

ప్రతిరోజూ లక్షలాది మంది లబ్ధిదారులకు పోషకాహార భోజనాలను అందించడంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ – కు ఉన్న విస్తృత అనుభవం, అలాగే మిల్లెట్ల ఉత్పత్తి, సంరక్షణ, విలువ జోడింపు మరియు విలువ శ్రేణి అభివృద్ధిలో ఐసీఏఆర్ ఐఐఎంఆర్‌కు ఉన్న శాస్త్రీయ నైపుణ్యం కలిసి ఆహార వైవిధ్యం, పోషక భద్రత మరియు సుస్థిర ఆహార వ్యవస్థల మెరుగుదలకు గణనీయంగా దోహదపడతాయని ఆమె అన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా మిల్లెట్ పండించే రైతులను వంటి పెద్ద స్థాయి సమర్పిత వంటశాలలతో అనుసంధానం చేయడం సాధ్యమవుతుందని, తద్వారా రైతుల నుంచే నాణ్యమైన ముడిసరకులు నేరుగా అందడంతో పాటు వారి ఆదాయం కూడా పెరుగుతుందని డా. తారా సత్యవతి గారు వివరించారు. ప్రతి వ్యక్తి ఆహారపు పళ్లెంలో మిల్లెట్లు ఉండేలా చేయాలనే లక్ష్యం దిశగా ఇది ఒక కీలక ముందడుగు అని ఆమె స్పష్టం చేశారు.ఈ అవగాహన ఒప్పందం పోషణ, స్థిరత్వం, సామాజిక సంక్షేమం పట్ల రెండు సంస్థల సంయుక్త నిబద్ధతకు నిదర్శనం. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం ఆలోచనలను పరిశోధన, విధానాల స్థాయి నుండి సామాజిక స్థాయికి తీసుకెళ్లే దిశగా ఈ సహకారం కీలక పాత్ర పోషించనుంది.

హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ గురించి :హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ) ఒక లాభాపేక్ష లేని సంస్థ. పెద్ద ఎత్తున ఆహార సేవలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆకలి, పోషకాహార లోపం, సామాజిక అసమానతలను తగ్గించేందుకు దేశవ్యాప్తంగా సేవలందిస్తోంది.

**భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ గురించి :**

భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యంలోని ప్రముఖ జాతీయ సంస్థ. చిరుధాన్యాల పరిశోధన, అభివృద్ధి, ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తూ, జాతీయ ఆహార మరియు పోషక భద్రత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తోంది.

ధన్యవాదాలతో,
పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్





